
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY



అనంత విస్మరణ..!

జిల్లా కేంద్రమైన అనంతపురం నగరానికి ప్రత్యేకత ఉంది. ఇలాంటి చోట గెలవడానికి వైసీపీ అభ్యర్థిగా అనంత వెంకటరామిరెడ్డి గత ఎన్నికల్లో అంతులేని హామీలు ఇచ్చారు. గెలిచి ఐదేళ్లవుతున్నా ప్రచార ఆర్భాటమే తప్ప చేసిందేమీ లేదు. రక్షణ గోడపై స్వయాన సీఎం హామీ ఇచ్చినా దిక్కులేకుండా పోయింది. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ కలగానే మిగిలిపోయింది. నగర పాలక సంస్థలో అంతర్గత పోరు తారస్థాయికి చేరింది. కమీషన్లు తీసుకుంటున్నారని ఎమ్మెల్యే అనంత వెంకట రామిరెడ్డిపై ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. అభివృద్ధిని గాలికి వదిలేశారని స్థానికులు మండిపడుతున్నారు.


నాడు కళకళ

పచ్చ దనంలో ఎంత తేడా


నేడు వెలవెల



అనంతపురం క్రైం, మే 1: వైసీపీ ప్రభుత్వం ఐదేళ్ల పాలన పూర్తి అయ్యింది. మళ్లీ ఎన్నికలు జరుగుతున్నాయి. అనంత అర్బన్‌కు అప్పటి విపక్ష నేత వైఎస్ జగన్, నాటి ఎమ్మెల్యే అభ్యర్థి అనంత వెంకటరామిరెడ్డి అలివిగాని హామీలు ఇచ్చారు. అధికారంలోకి వచ్చాక విస్మరించారు. నగర రూపురేఖలు మారుస్తామని హామీ ఇచ్చిన అనంత వెంకటరామిరెడ్డి.. నిజంగానే మాట నిలబెట్టుకున్నారు. అనంత రూపురేఖలను బళ్లారి బైపాస్ నుంచి పంగళ్ రోడ్డు వరకూ ప్రతిష్ఠాత్మక రోడ్డును 'వంకరగా మార్చేశారు. అప్పట్లో 'సుందరఅనంత-మన అనంత' పేరుతో అధికారులు, కాంట్రాక్టర్లు రూ.కోట్లలో బిల్లులు చేసుకున్నారు. చెత్తను తొలగించి ఉంటే కాస్తలో కాస్త సుందరంగా ఉండేది. కానీ చెత్త దిబ్బలుగా దర్శనమిస్తున్నాయి. ఈ ఐదేళ్లలో చేసిందేమీ లేకపోయినా గొప్పలు చెప్పుకుంటూ వచ్చారు. పాలకవర్గంలో కీలకమైన మేయర్, డిప్యూటీ మేయర్ల మధ్య అంతర్గత విభేదాలున్నాయనే విషయం పలు సందర్భాల్లో బయటపడింది. పాలకవర్గంలో కొందరు ఆదాయం కోసమే పనిచేస్తూ అభివృద్ధి పట్టించుకోలేదనే విమర్శలు ఉన్నాయి. మరీ ముఖ్యంగా అధికారులు, పాలకవర్గంలో కొందరి వ్యవహారంతో అవినీతి తారస్థాయికి చేరింది.

నగరంలో పారిశుధ్యం ప్రధాన సమస్య మురుగు తీయని కాలువలు, మురికి నీటితో పొంగుతున్న కాలువలు దర్శనమిస్తుంటాయి. పందులు, దోమల బెడద నిత్యం ఉండేదే. కార్పొరేషన్ అయినప్పటికీ మున్సిపల్ కార్మికుల సంఖ్య తక్కువగానే ఉంది. దీంతో పారిశుధ్య సమస్య ప్రశ్నార్థకంగా మిగిలిపోతోంది.



అనంత వంకర రోడ్లతో ఇబ్బందు లెన్నో..



అర్బన్‌లో రహదారులు అస్తవ్యస్తం
సుందర అనంత.. చెత్తమయం
డంప్ యార్డు సమస్యకు పరిష్కారమేదీ..?

హామీలు మరిచిన సీఎం, ఎమ్మెల్యే

సీఎం హామీకే దిక్కులేదు



అనంతపురం నగరంలో 2022 అక్టోబరులో కురిసిన వర్షాలకు నగరంతో పాటు చుట్టు పక్కల గ్రామీణ ప్రాంతాలు జలదిగ్బంధంలో చిక్కుకున్నాయి. ఆ సమయంలో రక్షణ గోడ నిర్మాణం చేపట్టడానికి ముఖ్యమంత్రి సమక్షంలో జరిగిన సమావేశంలో హామీ ఇచ్చారు. ఆ హామీ ఇప్పటి వరకు నెరవేరలేదు. వరదల సందర్భంగా చేపట్టిన చర్యలు తూతూమంత్రమే. నగరంలోని ప్రధాన కాలువలైన మరువవంక, నడిమివంక రక్షణ గోడ, వంతెన నిర్మాణాలు నిర్మిస్తామని ఇచ్చిన హామీలు అమలుకు నోచుకోలేదు. శివారు ప్రాంతాల్లో పారిశుధ్యం మెరుగు పరిచి డ్రైనేజీ నిర్మాణాలు చేస్తామని చెప్పినా అమలు కాలేదు.



- అనంతపురం నగరం గుత్తిరోడ్డులో ఉన్న డంపింగ్‌యార్డ్ తరలింపు సైతం హామీగానే మిగిలిపోయింది. ఆ యార్డ్ వలన స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. 2022లో చెత్తను బయోమైనింగ్ విధానంలో కొంత తొలగించారు. మళ్లీ చెత్త గుట్టలుగా పేరుకుపోయింది.
- నగరం చుట్టూ రింగ్ రోడ్డు ఏర్పాటు చేస్తామని ఇచ్చిన హామీ అసలు కార్యాచరణే రూపొందలేదు. ప్రతిపాదన సైతం ముందుకు సాగలేదు.
- పేదలందరికీ పక్కా ఇళ్లు నిర్మాణం చేపడతామని చెప్పినా నగరంలోని కొన్ని ప్రాంతాల్లో మాత్రమే సొంత స్థలాల్లో ఇళ్ల నిర్మాణం చేసుకున్నారు. వాటికి బిల్లులవుతాయనే నమ్మకాన్ని సైతం కల్పించలేదు. నగరంలోని ప్రజలకు శివారు ప్రాంతాల్లోని జగనన్న లేఅవుట్లలో ఇళ్లు కేటాయించారు. కొన్ని నిర్మాణాలు సాగుతుండగా, మరికొన్ని ప్రాంతాల్లో అసలు ప్రారంభమే కాలేదు. ఇప్పటిదాకా కనీసం ఒక్క ఇల్లు కూడా పూర్తి కాలేదు.
- అనంతపురం నగర శివారులోని కాలనీలకు సైతం పీఏబీఆర్ ద్వారా తాగునీరు అందిస్తామని ఇచ్చిన హామీ ఇంకా నెరవేరలేదు. రుద్రంపేట, అనంతపురం గ్రామీణ పంచాయతీల్లో ఇంకా తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపలేదు.


పీఏబీఆర్ (ఫైల్)



అమలు ఏదీ..?

అనంతపురం నగర జనాబా 3.50లక్షలకు చేరుకుంది. పారిశుధ్యం అత్యంత ప్రధాన సమస్యగా మారింది. ఎన్నికలకు ముందు అనంత వెంకటరామిరెడ్డి భూగర్భ డ్రైనేజీ ఏర్పాటు చేస్తానని ప్రధానంగా హామీ ఇచ్చారు. ఇందుకు రూ.200కోట్లతో ప్రతిపాదనలు చేసినా ఇప్పటిదాకా ఆ దిశగా ఒక్క అడుగు కూడా ముందుకు పడలేదు. ఐదేళ్లు గడుస్తున్నా అండర్ గ్రౌండ్ డ్రైనేజీ ఊసే లేకపోవడం గమనార్హం.

అవినీతి మరక

అనంతపురం ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డికి కమీషన్ విషయంలో అవినీతి మరక అంటుకుంది. రోడ్ల నిర్మాణాల పనుల్లో ఎమ్మెల్యే కమీషన్లు తీసుకుంటున్నారన్న ఆరోపణలు వచ్చాయి. నగరంలోని పంగల్‌రోడ్డు నుంచి బళ్లారి బైపాస్ వరకు 9.2కిలో మీటర్ల మేర రూ.270కోట్ల వ్యయంతో చేపట్టిన ఫోర్‌లేన్ రోడ్డు నిర్మాణం విషయంలో రూ.కోట్లలో కమీషన్ పుచ్చుకున్నారన్న ప్రచారం సాగుతోంది. ఇదే రోడ్డు విషయంలో మేయర్, డిప్యూటీ మేయర్లకు కొంత శాతం కమీషన్ దక్కాయనే ఆరోపణలున్నాయి. ఈ వ్యవహారంలో కాంట్రాక్ట్ తమకు దక్కలేదని కొందరు కార్పొరేటర్లు గుర్రుగా ఉన్నారు.

- కార్పొరేటర్లు ఆదాయం లేకపోవడంతో ఎక్కడ ఆదాయం ఉంటే అక్కడ వాలిపోయారు. ప్రధానంగా అక్రమ కట్టడాలపై దృష్టి పెట్టి రూ.50వేల నుంచి రూ.5లక్షల వరకు వసూలు చేసుకుంటూ వచ్చారు. కాంట్రాక్టర్లు సైతం తమ డివిజన్లలో చేసే పనులకు 10శాతం కమీషన్ ఇవ్వాల్సిందేనంటూ అల్టిమేటం జారీ చేశారు.
- నగరంలో 50 డివిజన్లకు గాను 48మంది వైసీపీ కార్పొరేటర్లే గెలిచారు. పాలకవర్గం అస్తవ్యస్త పాలనతో అభివృద్ధి కుంటుపడింది. నగరపాలికలో టౌన్‌ప్లానింగ్ లాంటి విభాగాలు అవినీతికి కేరాఫ్ అడ్రస్‌లుగా నిలుస్తున్నాయి.



● డంపింగ్ యార్డులో బయోమైనింగ్ పేరుతో రూ.26కోట్లు ఖర్చు చేశారు. కానీ అక్కడ మతలబు జరిగి కొంత వైసీపీ నేతల జేబుల్లోకి వెళ్లిందనే ఆరోపణలు వినిపించాయి.

ప్రధాన సమస్యలివే...

- పీఏబీఆర్ నుంచి రూ.కోట్లు వెచ్చించి అనంతపురం నగరానికి తాగునీటి శుద్ధి చేసి అందిస్తున్నారు. కానీ తరచూ లీకేజీల సమస్యతో నీరు సరఫరా కాక నగర ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. వర్షాకాలంలో నీటి రంగే మారిపోతోంది. ఈ నేపథ్యంలో నగర ప్రజలు ఫిల్టర్ వాటర్‌కే మొగ్గు చూపుతున్నారు.
- నగరంలో అక్కడక్కడా రోడ్లు వేసినప్పటికీ ఇంకా కొన్ని ప్రాంతాల్లో మట్టిరోడ్లు, గుంతల రోడ్లే దర్శనమిస్తున్నాయి. గత కొంతకాలంగా అభివృద్ధి చెందిన శ్రీనగర్ కాలనీలో చాలా వరకు మట్టిరోడ్డే ఉంది. మరి కొన్ని ప్రధాన రహదారులతో పాటు చిన్న కాలనీ రోడ్లలో సైతం గుంతల రోడ్లే ఉన్నాయి. ఏపీఎంఐపీ ద్వారా పైపులైన్లకు గత ప్రభుత్వంలో గుంతలు తవ్వారు. వాటినీ ఇప్పటికీ సరిగా పూడ్చలేని పరిస్థితి.
- నగరంలో రూ.35కోట్లకు పైగా పనులకు టెండర్ పిలిచి, సంబంధిత కాంట్రాక్టర్లతో అగ్రిమెంట్ కుదుర్చుకున్నారు. కానీ గత బిల్లులు రావడం లేదనే సాకు చూపి ఆ పనులు చేపట్టడానికి కాంట్రాక్టర్లు ముందుకు రాలేదు. దీంతో జనరల్ ఫండ్, 15వ ఆర్థిక సంఘం నిధులు, స్పెషల్ గ్రాంట్ కింద మంజూరైన అభివృద్ధి పనులకు బ్రేక్‌లు పడ్డాయి.
- నగరంలోని ప్రధాన రహదారుల్లో ట్రాఫిక్ సమస్య గురించి ఎంత తక్కువ చెప్పుకుంటే అంత మంచిది. నగరంలో ఏ ప్రధాన రోడ్డును కూడా మాస్టర్ ప్లాన్ ప్రకారం విస్తరించింది లేదు. పాతూరులోని తిలక్‌రోడ్డు, గాంధీబజార్ రోడ్డు, ఆర్ఎఫ్‌రోడ్డు, రాజురోడ్డు లాంటి ప్రధాన రహదారులు నిత్యం ట్రాఫిక్‌తో కిటకిటలాడుతుంటాయి. శ్రీకంఠం సర్కిల్ నిత్యం బిజీగానే ఉంటుంది. ఫోర్‌లేన్ రోడ్డు రూపంలోనైనా సుభాష్‌రోడ్డు విస్తరణకు నోచుకుంటుందని భావించినా అది ఊహాగానాలకే పరిమితమైంది. సప్తగిరి సర్కిల్‌ను విస్తరించే యోచనే కనిపించట్లేదు.


తిలక్ రోడ్డు


గాంధీ బజార్

టార్గెట్.. టీడీపీ..!



పార్టీ మారిన వారిపై కక్ష సాధింపు..

నగేష్‌పై దాడి కేసులో నిందితులు వైసీపీని వీడినవారే..

- ఎస్సీ, ఎస్టీ కేసులు నమోదు చేసిన పోలీసులు
- టీడీపీ రాష్ట్ర కార్యదర్శి జయరాంనాయుడు అరెస్టు
- పోలీస్ స్టేషన్ వద్ద ఆందోళనకు దిగిన టీడీపీ శ్రేణులు
- అనంత ఎమ్మెల్యే, డీఎస్పీపై ఎన్నికల పరిశీలకుడికి ఫిర్యాదు

అనంతపురం అర్బన్/క్రైం, మే 1: వైసీపీ నాయకుడు నగేష్‌పై మంగళవారం జరిగిన దాడిని ఆసరాగా చేసుకుని పోలీసులు టీడీపీ కీలక నాయకులను టార్గెట్ చేశారు. మరీ ముఖ్యంగా.. వైసీపీని వీడి.. టీడీపీలో చేరినవారిపై గురి పెట్టారు. టీడీపీ రాష్ట్ర కార్యదర్శి జయరాం నాయుడును మంగళవారం అర్ధరాత్రి అరెస్టు చేశారు. అనంతపురం రూరల్ పంచాయతీ పరిధిలోని రామక్రిష్ణ కాలనీలో ఎంపీటీసీ భర్త, టీడీపీ నాయకుడు నగేష్‌పై మంగళవారం దాడి జరిగింది. ఆయన కళ్లలో కారంకొట్టి కొందరు దాడి చేశారు. బాధితుల ఫిర్యాదు మేరకు జయరాంనాయుడు సహా 14 మందిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద వన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేశారు. ఆ తరువాత అర్ధరాత్రి సమయంలో జయరాం నాయుడును అదుపులోకి తీసుకుని ఉమ్మడి జిల్లాలోని వివిధ స్టేషన్ల చుట్టూ తిప్పారు. అనంతపురం త్రీటౌన్ పోలీసు స్టేషన్‌కు బుధవారం ఉదయం తీసుకువచ్చారు.

ఇది కుట్ర..

అనంత అర్బన్ కూటమి అభ్యర్థి దగ్గుబాటి వెంకటేశ్వరప్రసాద్, టీడీపీ జిల్లా అధ్యక్షుడు వెంకటశివుడు యాదవ్ ఆధ్వర్యంలో పెద్దఎత్తున టీడీపీ నాయకులు, కార్యకర్తలు త్రీటౌన్ పోలీస్ స్టేషన్ వద్ద బుధవారం ఆందోళనకు దిగారు. వారం రోజులుగా డీఎస్పీ వీరరాఘవరెడ్డి, కొందరు సీఐలు.. టీడీపీ నాయకులు, కార్యకర్తలను టార్గెట్ చేస్తున్నారని ఆరోపించారు. వైసీపీ అభ్యర్థి అనంత వెంకటరామిరెడ్డికి తొత్తుగా పనిచేస్తున్నారని మండిపడ్డారు. వైసీపీ నాయకుడు నగేష్‌పై వ్యక్తిగత సమస్యల కారణంగా దాడి జరిగిందని, ఆ ఘటనతో టీడీపీ నాయకుడు జయరాంనాయుడుకు ఎలాంటి సంబంధం లేదని అన్నారు. అయినా, ఎమ్మెల్యే, డీఎస్పీ కలిసి ఆయనపై అక్రమ కేసు బనాయించారని ఆరోపించారు. అనంతరం అక్కడి నుంచి ఆర్అండ్‌బీ అతిథి గృహం వద్దకు చేరుకుని, ఎన్నికల పరిశీలకుడు, ఐపీఎస్ అధికారి రవికుమార్‌కు ఫిర్యాదు చేశారు. వైసీపీకి అనుకూలంగా వ్యవహరిస్తున్న డీఎస్పీ, సీఐలను సస్పెండ్ చేయాలని కోరారు. ఈ విషయంపై ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేస్తామని టీడీపీ నాయకులు తెలిపారు.

పార్టీని వీడినవారిపై కేసు

రామకృష్ణ కాలనీలో నగేష్‌పై జరిగిన దాడి ఘటనలో సంబంధం లేని వారిని సైతం కేసులో ఇరికించారన్న ఆరోపణలు వస్తున్నాయి. వైసీపీ కార్పొరేటర్ హరిత, ఆమె భర్త జయరాంనాయుడు, కార్పొరేటర్ బాబా ఫక్రుద్దీన్ పలువురు కార్యకర్తలతో కలిసి ఇటీవల టీడీపీలో చేరారు. ఇది గిట్టని వైసీపీ నాయకులు వారిపై కక్షపూరితంగా వ్యవహరిస్తున్నారు. దాడి జరిగినచోట జయరాం నాయుడు లేకపోయినా.. దాడికి ప్రేరేపించారని కేసులో ఆయన పేరు చేర్చారు. చివరికి ఆయన భార్య, కార్పొరేటర్ హరిత పేరును సైతం కేసులో చేర్చారు. నిందితులలో 80 శాతం మంది టీడీపీలో చేరిన వారే కావడం గమనార్హం. దాడి ఘటనను ఆసరగా తీసుకుని.. పార్టీ మారినవారిపై కేసు పెట్టించింది ఎమ్మెల్యే అనంతనా..? లేక డీఎస్పీ వీరరాఘవరెడ్డా..? అన్న చర్చ నడుస్తోంది.


త్రీటౌన్ పోలీసు స్టేషన్ ఎదుట బైఠాయించిన టీడీపీ నాయకులు


ఎన్నికల పరిశీలకుడికి ఫిర్యాదు చేస్తున్న టీడీపీ నాయకులు

పోలీసుల వీరవిధేయత

వీరరాఘవరెడ్డి అనంతపురం డీఎస్పీగా విధుల్లో చేరినప్పటి నుంచి వైసీపీకి వీరవిధేయత కనబరుస్తున్నారనే విమర్శలను మూటగట్టుకుంటున్నారు. ఎన్నికలకు ఏడాది ముందు బదిలీ అయిన ఆయన.. మళ్లీ ఎన్నికల ముందు నగరానికి వచ్చారు. వైసీపీ సామాజికవర్గం కావడం, ఆ పార్టీ నాయకులు బాగా 'మర్యాదలు' చేయడం కారణంగా ఆయన టీడీపీని టార్గెట్ చేస్తున్నారని ప్రచారం జరుగుతోంది. వన్‌టౌన్ సీఐ రెడ్డప్ప సైతం ఈ కేసులో ఉన్న వారిని భయభ్రాంతులకు గురిచేశారనే ఆరోపణలు వస్తున్నాయి. వైసీపీ నాయకుడిపై దాడి జరిగితే.. అర్ధరాత్రి హల్‌చల్ చేసిన జిల్లా పోలీసులు.. అదే టీడీపీ వర్గీయులపై వరుస దాడులు జరుగుతున్నా స్పందించడం లేదు. కనగానపల్లి వైసీపీ కార్యకర్త బండి రవి.. టీడీపీ కార్యకర్తలపై విచక్షణా రహితంగా దాడి చేసినా పట్టించుకోవడం లేదు. ఆత్మకూరు మండలంలో టీడీపీ కార్యకర్త వన్నూరుపై దాడి జరిగినా స్పందన లేదు.

టీడీపీ రాష్ట్ర కమిటీలో చోటు

అనంతపురం అర్బన్, మే 1: జిల్లాలోని పలువురు టీడీపీ నాయకులకు పార్టీ రాష్ట్ర కమిటీలో అవకాశం కల్పించారు. గుంతకల్లు మాజీ ఎమ్మెల్యే జితేంద్రగౌడ్‌ను పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా నియమించారు. మాజీ డిప్యూటీ మేయర్ గంపన్నను రాష్ట్ర కార్యదర్శిగా, నటేష్ చౌదరిని రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శిగా నియమించారు. మడకశిర మాజీ ఎమ్మెల్యే ఈరన్నను అనంతపురం పార్లమెంట్ నియోజకవర్గ ఎన్నికల సమన్వయకర్తగా నియమిస్తూ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు.

రెండో విడత ర్యాండమైజేషన్ పూర్తి

● జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ వినోద్ కుమార్

అనంతపురం టౌన్, మే 1:
ఈవీఎంల రెండో ర్యాండమైజేషన్ ప్రక్రియను పారదర్శకంగా పూర్తి చేశామని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ వినోద్‌కుమార్ తెలిపారు. బుధవారం కలెక్టరేట్‌లోని రెవెన్యూ భవనంలో అసెంబ్లీ నియోజకవర్గస్థాయిలో ఈ ప్రక్రియను ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు, రాజకీయపార్టీల ప్రతినిధుల సమక్షంలో నిర్వహించామన్నారు. గుంతకల్లు, తాడిపత్రి, శింగనమల, అనంతపురం అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించిన ఎన్నికల సాధారణ పరిశీలకుడు మనీష్‌సింగ్ ఆధ్వర్యంలో... అనంతపురం పార్లమెంట్ నియోజకవర్గం, రాయదుర్గం, ఉరవకొండ, కళ్యాణదుర్గం అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించిన ఎన్నికల సాధారణ పరిశీలకుడు అజయ్‌నాథ్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. ఈవీఎంలు, వీవీప్యాట్స్ ర్యాండమైజేషన్ కోసం ఎన్నికల కమిషన్ ప్రత్యేక సాఫ్ట్‌వేర్‌ను అభివృద్ధి చేసిందన్నారు. కార్యక్రమంలో జేసీ కేతన్‌గార్గ్, నగరపాలక సంస్థ కమిషనర్ మేఘ స్వరూప్, అసిస్టెంట్ కలెక్టర్ వినూత్న, రిటర్నింగ్ అధికారులు రాణిసుస్మిత, కరుణకుమారి, శ్రీనివాసులు రెడ్డి, వసంతబాబు, వెన్నెల శ్రీను, రాంభూపాల్ రెడ్డి, అధికారులు పాల్గొన్నారు.

దప్పిక తీర్చుకోడమూ తప్పేనా..?

పామిడి పీఎస్ వద్ద మహిళల ఆందోళన
సీఐ దురుసుగా ప్రవర్తించారని ఆగ్రహం


సీఐతో వాగ్వాదం

పామిడి, మే 1: సీఐ రాజశేఖర్‌రెడ్డి దురుసుగా ప్రవర్తించారని ఆరోపిస్తూ తంబళ్లపల్లి ఎస్సీ కాలనీ మహిళలు పామిడి పోలీస్ స్టేషన్ ఎదుట ఆందోళనకు దిగారు. ఎస్సీ కాలనీలో ఆరు నెలలుగా తీవ్ర తాగునీటి ఎద్దడి నెలకొందని, పంచాయతీ సర్పంచు, అధికారులకు విన్నవించినా పట్టించుకోవడం లేదని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేశారు. గత్యంతరం లేక తాము స్వయంగా పైపులైను ఏర్పాటు చేసుకునేందుకు చందాలు వేసుకుని పనులు ప్రారంభించామని, ఆ క్రమంలో సత్యసాయిబాబా వాటర్ పైపు పగిలిపోయిందని తెలిపారు. దీనిపై నీలూరు పంచాయతీ కార్యదర్శి సంధ్యారాణి.. పోలీసులకు ఫిర్యాదు చేశారని తెలిపారు. విచారించేందుకు వచ్చిన సీఐ రాజశేఖర్‌రెడ్డి తమపట్ల దురుసుగా ప్రవర్తించారని మహిళలు ఆవేదన వ్యక్తంచేశారు. పైపులైన్ ఏర్పాటుకు ఉపయోగించిన ఎక్స్‌కవేటర్‌ను స్టేషన్‌కు తరలించారని, కాలనీవాసులను సైతం స్టేషన్‌కు తీసుకువెళ్లారని తెలిపారు. తాగునీటి సమస్యను అధికారులు పరిష్కరించలేదని, తమ సమస్యను తాము పరిష్కరించుకుంటున్నా పోలీసులు అదుపులోకి తీసుకోవడం ఏమిటని ఆగ్రహం వ్యక్తం చేశారు. 'మిమ్మల్ని జైలుకు పంపితీరుతా.. లేకపోతే నా పేరు రాజశేఖర్‌రెడ్డే కాదు' అని బెదిరించారని ఆరోపించారు. కాలనీవాసులను వదిలిపెట్టాని పట్టుబట్టారు. పోలీసులతో వాగ్వాదానికి దిగారు. విషయం తెలుసుకున్న టీడీపీ నాయకులు సీఐని నిలదీశారు. తాగునీటి కోసం స్వచ్ఛందంగా ప్రజలు ఏర్పాటు చేసుకుంటున్న పైపులైన్‌పై రాజకీయం చేయడం తగదని అన్నారు. ఆందోళన ఉధృతం అవుతుందేమోనని భావించిన గుత్తి సీఐ వెంకటరామిరెడ్డి తన సిబ్బందితో పామిడి పోలీసు స్టేషన్‌కు వచ్చి చర్చించారు. రాత్రి పది గంటల సమయంలో కాలనీవాసులను సొంత పూచీకత్తుపై వదిలిపెట్టారు.

కూటమి అభ్యర్థులను గెలిపిద్దాం

మైనార్టీ హక్కుల పరిరక్షణ సమితి


మాట్లాడుతున్న షరీఫ్

తాడిపత్రి టౌన్, మే 1: రాష్ట్రంలో టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించి.. మన అభివృద్ధికి మనమే బాటలు వేసుకుందామని మైనార్టీ హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు మహమ్మద్ ఫరూక్ సిబ్లి.. ముస్లింలకు పిలుపునిచ్చారు. పట్టణంలోని సత్యసాయి కల్యాణ మండపంలో బుధవారం జరిగిన ముస్లింల ఆత్మీయ సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై, ప్రసంగించారు. టీడీపీ అధినేత చంద్రబాబుతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని అన్నారు. నూర్‌బాషాల సంఘం అభివృద్ధికి మేనిఫెస్టోలో రూ.వందకోట్లు కేటాయించడం చంద్రబాబుకు మైనార్టీల పట్ల ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనమని అన్నారు. జగన్ బటన్ నొక్కుడుతో రాష్ట్రం అభివృద్ధి చెందదని అన్నారు. ముస్లింలకు 4 శాతం రిజర్వేషన్‌ను కేంద్ర ప్రభుత్వం ఎత్తివేస్తుందని వైసీపీ చేస్తున్న అసత్య ప్రచారాలను నమ్మవద్దని కోరారు.

● వైసీపీ ప్రభుత్వం ముస్లింలకు చేసిందేమి లేదని శాసనమండలి మాజీ ఛైర్మన్ మహమ్మద్ షరీఫ్ అన్నారు. మైనార్టీల ఓట్లతో గెలవాలని వైసీపీ ప్రయత్నిస్తోందని అన్నారు.

● బీజేపీ ముస్లింలకు వ్యతిరేకం కాదని అనంతపురం ఎంపీ అభ్యర్థి అంబికా లక్ష్మీనారాయణ అన్నారు. అందరి అభివృద్ధే కూటమి ప్రధాన ఉద్దేశమని అన్నారు. వైసీపీ అబద్ధాలను ఎవరూ నమ్మవద్దని కోరారు.

● ముస్లిం సోదరులకు జేసీ కుటుంబం ఎప్పుడూ అండగా ఉంటుందని ఎమ్మెల్యే అభ్యర్థి జేసీ అశ్మిత్‌రెడ్డి అన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడితే రంజాన్ తోఫాతోపాటు నిలిచిపోయిన పథకాలను అన్నింటిని పునరుద్ధరిస్తామని అన్నారు.

● జేసీ సోదరులకు మైనార్టీలు అంటే ఎంతో ప్రేమ అని టీడీపీ నేత జేసీ పవన్‌రెడ్డి అన్నారు. బీడీ కార్మికుల కోసం స్థలాలు, ఆటోనగర్ నిర్మాణం చేపట్టిన ఘనత జేసీ బ్రదర్స్‌కు దక్కుతుందని అన్నారు. సమావేశంలో మాజీ ఎమ్మెల్సీ దీపక్‌రెడ్డి, జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జి కదిరి శ్రీకాంత్‌రెడ్డి, మైనార్టీ విభాగం రాష్ట్ర కార్యదర్శి జిలాన్‌బాషా, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్ గౌస్‌మొద్దీన్ పాల్గొన్నారు.


హాజరైన మైనార్టీలు

ఎందుకు ఇలా చేశారు..?

కౌలు రైతుల ఆవేదన

కళ్యాణదుర్గం, మే 1: 'కౌలు రైతులను ఆదుకుంటాం. వారికి అండగా నిలుస్తాం. గుర్తింపు కార్డులు ఇచ్చి వారికి బ్యాంకుల ద్వారా రుణాలు ఇప్పిస్తాం' అని ప్రతిపక్ష నేతగా జగన్మోహన్‌రెడ్డి గొప్పలు చెప్పారు. ఓట్లే వేయించుకుని, అధికారంలోకి వచ్చాక వారిని ఏ మాత్రం పట్టించుకోలేదు. వారి కష్టాన్ని గుర్తించలేదు. కొందరికి సీసీఆర్‌సీ కార్డులు అందలేదు. మరికొందరికి పంట సాగుదారు హక్కు పత్రాలు ఇచ్చినా ఏ మాత్రం ప్రయోజనం చేకూరలేదు. కళ్యాణదుర్గం నియోజకవర్గంలో సుమారు 30 వేల మంది కౌలు రైతులు ఉన్నారు. ఎకరాకు సుమారు రూ. 17 వేలు నుంచి రూ. 24 వేలు వరకు కౌలు చెల్లిస్తున్నారు. అధిక వడ్డీలకు రుణాలు తెచ్చి సాగు చేస్తున్నారు. తీవ్ర వర్షాభావం, తెగుళ్ల కారణంగా పెట్టుబడులు దక్కక, ప్రభుత్వ సాయం అందక కౌలు రైతులు అప్పులు తీర్చలేక బలవన్మరణాలకు పాల్పడుతున్నారు.



ప్రభుత్వ సాయం అందలేదు..

కౌలుకు తీసుకుని పంటలు సాగు చేస్తున్న రైతులకు ప్రభుత్వ సాయం అందలేదు. అతివృష్టి, అనావృష్టి, తెగుళ్లతో ఆశించిన దిగుబడి రావడం లేదు. ఈ ఏడాది మిరప సాగు చేసి గిట్టుబాటు ధర లేక తీవ్ర నష్టం వాటిల్లింది. ప్రభుత్వం నుంచి ఎలాంటి సాయం అందలేదు.

- బొమ్మన్న, ఒంటారెడ్డిపల్లి, కంబదూరు



అందని వడ్డీలేని రుణాలు

కౌలు రైతులకు పంటల బీమా వర్తింపజేస్తామని, వడ్డీలేని రుణాలు ఇస్తామని గత ఎన్నికల సమయంలో వైసీపీ నాయకులు ప్రచారం చేశారు. బ్యాంకులకు వెళితే భూయజమానులకే రుణాలిచ్చేశామని, మళ్లీ మీకు రుణాలు ఇవ్వలేమని చేతులెత్తేశారు. పెట్టుబడులు పెరిగాయి. ఇటు పంటలు చేతికందక అటు ప్రభుత్వ సాయం అందక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాం.

- రవి, ఒంటారెడ్డిపల్లి, కంబదూరు



సంక్షేమాన్ని మరిచారు

ఐదేళ్లుగా కౌలు రైతుల కష్టాలను వైసీపీ ప్రభుత్వం పట్టించుకోలేదు. పెట్టుబడులు పెరిగినా పండించిన ధాన్యానికి గిట్టుబాటు ధర లభించడం లేదు. తుఫానుతో దెబ్బతిన్న పంటలకు పరిహారం అందలేదు. భూసార పరీక్షల ఊసేలేదు.

- శ్రీనివాసులు, జల్లిపల్లి, కంబదూరు

భారత ఎన్నికల సంఘానికి 74 సంవత్సరాలు

భారత ఎన్నికల సంఘం ఏర్పడి 74 సంవత్సరాలు గడుస్తోంది. భారత ఎన్నికల సంఘం ఓ స్వతంత్ర రాజ్యాంగ వ్యవస్థ. ఎన్నిలకు సంబంధించిన ప్రతి నిర్ణయాన్ని స్వేచ్ఛగా తీసుకుంటుంది. 1950 జనవరి 25న భారత ఎన్నికల సంఘం ఏర్పడింది. దేశ సార్వత్రిక ఎన్నికల సందర్భంగా ఏక కాలంలో దేశ వ్యాప్తంగా దాదాపు 50లక్షల మంది ఉద్యోగుల సేవలను ఎన్నికల సంఘం వినియోగించుకుంటుంది. ఎన్నికల సంఘం ఏర్పాటు అయ్యాక మొదటి సాధారణ ఎన్నికలను హిమాచల్ ప్రదేశ్‌లోని చిని నియోజకవర్గంలో నిర్వహిం చారు. సీనియర్ ఐఏఎస్ అధికారులను ఎన్నికల సంఘం కమిషనర్లుగా రాష్ట్రపతి నియమిస్తారు. ఎన్నికల సంఘానికి పలు అనుబంధ విభాగాలుంటాయి. మొదటి భారత ఎన్నికల సంఘం కమిషనర్‌గా సుకుమార్‌సేన్ నియమితుల య్యారు. అయితే ప్రతి రాష్ట్రానికి కూడా ఒక ఎన్నికల సంఘం ఉంటుంది. ఆసంఘాలన్ని భారత ఎన్నికల సంఘం పరిధిలో విధులు నిర్వహిస్తుంటారు. రెండింటి మధ్య పని విభజన, సమన్వయం, తదితరాంశాలపై పారదర్శకత ఉంటుంది.

- కదిరి అర్బన్



అంతా సర్వేలమయం

గోప్యంగా సమాచార సేకరణ...
అభ్యర్థులకు నివేదికలు ఇస్తున్న సర్వే బృందాలు

హిందూపురం, మే1 : సార్వత్రిక ఎన్నికల్లో విజయతీరాలు చేరేందుకు సర్వేలు కీలకమయ్యాయి. వివిధ సంస్థలతోపాటు అభ్యర్థులు ఏర్పాటు చేసుకున్న సొంత సర్వే ఏజెన్సీలు నియోజకవర్గాల వారిగా ఓటర్ల మనస్తత్వం తెలుసుకునేందుకు జల్లెడ పడుతున్నాయి. సర్వేల ఆధారంగా ఆయా మండలాల్లో అనుకూలత, ప్రతికూలతపై సర్వే సంస్థల ప్రతినిధులు అభ్యర్థులకు నివేదిక ఇస్తున్నారు. ఈ నివేదిక ద్వారా ఎక్కడైనా లోటుపాట్లు ఉంటే చక్కబెట్టుకునే అవకాశం చిక్కుతుంది. ఈ సర్వే వ్యవహారమంతా గోప్యంగా సాగుతోంది. ఎక్కడ పది మంది గుమిగూడి ఉంటారో వారి వద్ద చర్చలు జరుపుతారు. వారి నుంచి సమాచారం రాబట్టి ఆ మేరకు నివేదికను రూపొందిస్తారు. వృద్ధులు, యువకులు, మహిళలు కొత్తగా ఓటర్లయిన యువత, నిరుద్యోగుల నుంచి అనుకూల, ప్రతికూల అంశాలపై ఆరాతీస్తున్నారు. సర్వేల ద్వారా ప్రత్యర్థుల వ్యూహాలు కూడా తెలుస్తుంటాయి. రాజకీయాలకు సంబంధంలేని సమీప బంధుమిత్రులతో కూడా కొత్త విషయాలు తెలుసుకుని అభ్యర్థులకు వినిపిస్తున్నారు. సర్వేల ద్వారా అభ్యర్థులు తమ విజయానికి ప్రణాళికలు రూపొందించుకుంటున్నారు. ఆయా పార్టీలు ఈసారి ఎక్కువ భాగం సర్వేల ఆధారంగానే అభ్యర్థులను ప్రకటించాయి. అధికార పార్టీ తాము చేసిన పనులు, ప్రస్తుత పరిస్థితులు, అనుకూల, ప్రతికూలతలను ఆరాతీస్తున్నట్లు సమాచారం. ప్రతికూల అంశాల వివరాలను సేకరించేందుకు సర్వేలో ముమ్మరం చేశాయి.

చేరికలు, అలకలపై దృష్టి



సర్వ బృందాలు ఓటర్లనాడి తెలుసుకోవడమేకాక ప్రస్తుత ఎన్నికల్లో పార్టీల బలాలు, బలహీనతలను గుర్తిస్తున్నాయి. సర్వే బృందం పనిచేసే పార్టీ ఎక్కడైనా బలహీనంగా ఉంటే అక్కడ ప్రత్యర్థి పార్టీ నుంచి ఎవరైనా నాయకులు వస్తారా..? వస్తే ఎంతమేర మేలు చేకూరుతుంది.. వారికి ఆర్థిక వనరులు, భవిష్యత్తులో పార్టీ నుంచి వారికి ఏవిధంగా ఉపయోగం ఉంటుందో సర్వేబృందాలు వివరిస్తూ మధ్యవర్తులుగా కూడా వ్యవహరిస్తున్నాయి. అధికార పార్టీకి సర్వే చేస్తున్న బృందాల ప్రతినిధులు వీటిపై ఎక్కువగా దృష్టి పెట్టారు. మరీ ముఖ్యంగా పార్టీలో అలిగినవారి వివరాలు ఆరాతీసి వారు ఎందుకు మౌనంగా ఉన్నారో సన్నిహితుల ద్వారా తెలుసుకుని ఎప్పటికప్పుడు అభ్యర్థులకు చేరవేస్తున్నారు.

గంట వ్యవధిలో అటూ .. ఇటూ...

రాప్తాడు, మే 1: మండలకేంద్రానికి చెందిన పెద్దన్నను బుధవారం ఉదయం తోపుదుర్తి నయనతా రెడ్డి బలవంతంగా వైసీపీ కండువా కప్పి పార్టీలోకి చేర్చుకున్నారు. బలవంతంగా పార్టీలోకి చేర్చుకోవడం నచ్చని పెద్దన్న గంట తరువాత టీడీపీ మండల ఇన్‌చార్జ్ ధర్మవరపు మురళి సమక్షంలో టీడీపీలో చేరారు. కార్యక్రమంలో కన్వీనర్ కొండప్ప, శివ పాల్గొన్నారు.


ధర్మవరపు మురళి ఆధ్వర్యంలో టీడీపీలోకి చేరిన పెద్దన్న


బూదగవి వద్ద చీకలగుర్కి గ్రామానికి వెళ్లే దారిలో శిథిలమైన బ్రిడ్జి

అన్నీ గాలి మాటలే..!

పనులు చేశాకే ఓట్లు అడుగుతామన్న వైసీపీ నాయకులు
ఐదేళ్లలో గ్రామాల వైపు తిరిగి చూడని వైనం
ఇప్పుడు మళ్లీ ఓట్లు అడుగుతుండటంపై ప్రజల ఆగ్రహం

విడపనకల్లు, మే 1: మండలంలోని చీకలగుర్కి గ్రామానికి వెళ్లే రహదారి పనులు చేసి, బ్రిడ్జి నిర్మాణం చేపట్టిన తరువాతనే ప్రజలను ఓట్లు అడుగుతామని వైసీపీ నేత విశ్వేశ్వరరెడ్డి గత ఎన్నికల సమయంలో హామీ ఇచ్చారు. కాని రోడ్డుపై ఒక్క గంప కంకరవేయలేదు, ఒక్క గంప ఇసుక వేయలేదు. చీకలగుర్కి గ్రామానికి బ్రిడ్జి నిర్మాణం చేపట్టి, రోడ్డు వేస్తామన్న నాయకుడు ఆపనులు చేయకుండానే, మళ్లీ తనకు ఓటు వేయాలని ఎన్నికల ప్రచారం నిర్వహిస్తుండటంపై ఆ ఊరి ప్రజలు బహిరంగంగానే విమర్శిస్తున్నారు.

- పెద్ద కొట్టాలపల్లి చీకలగురికి, మాళాపురం, బూదగవి, వెలిగొండ, కరకముక్కల గ్రామాలకు హంద్రీనీవా కాలువ ద్వారా సాగు నీరు అందించి దాదాపుగా 20వేల ఎకరాలకు సాగు నీరు అందిస్తామన్న వైసీపీ నాయకు లు కాలువ పనులు చేయకుండా ఐదేళ్ల గడిపేశారు. టీడీపీ పాలనలో కొట్టాలపల్లి వద్ద జాతీయ రహదారిపై బ్రిడ్జి నిర్మాణం పనులు చేపట్టారు ప్రభుత్వం మారటంతో ఆ పనులు ఆగిపోయాయి. పొలాల్లో తవ్విన కాలువల్లో ముళ్ల పొదలు పెరిగి పోయి, కాలువలు పూడి పోతున్నాయి. కనీసం ఒక్క ఎకరానికికూడా సాగు నీరు అందివ్వలేదు.
- గడేకల్లు గ్రామంలో జాతీయ రాహదారి పనులు నిలిపివేసి ఆరు సంవత్సరాలు అయింది. గ్రామస్థులు రాస్తారోకోలు, ధర్నాలు చేసినా అధికార పార్టీ నాయకులు పట్టించుకోలేదు. మాటలు చెప్పి ఓటర్లను నిలువునా మోసం చేయటం వైసీపీ నైజంగా మారిందని ఆయా గ్రామాల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.
- విడపనకల్లు మండలంలో ప్రధాన సాగునీటి వనరు జీబీసీ. దీని కింద వేల ఎకరాల్లో మిర్చి పంటలు సాగు చేస్తుంటారు. కానీ జీబీసీకి కూడా పూర్తి స్థాయిలో సాగు నీరు అందివ్వక పోవటంతో మిర్చి రైతులు వందల కోట్ల రూపాయలు పంటలు నష్ట పోయారు.

రోడ్లు, బ్రిడ్జి నిర్మాణం తర్వాతే ఓట్లు అడుగుతామన్నారు



చీకలగుర్కి గ్రామానికి రోడ్లు, బ్రిడ్జి నిర్మించిన తరువాతనే ఓట్లు అడుగుతామన్నారు. కానీ ఆ హామీ నేటికీ నెరవేరలేదు. మా గ్రామానికి రోడ్డు లేక రావాలంటేనే ఇబ్బందిగా ఉంది. బ్రిడ్జిలు కూలి పోయాయి. రోడ్లు అధ్వానంగా మారాయి. ఇచ్చిన మాట నెరవేర్చకున్నా మళ్లీ ఓట్లు అడిగేందుకు గ్రామానికి రావడం దారుణం.

- పద్మావతి, చీకలగుర్కి సర్పంచ్

ఇచ్చిన మాట మరిచిపోయారు



మా పొలంలోనే హంద్రీనీవా కాలువను తవ్వారు. సాగు నీరు వస్తే పంటలకు నీటి తడులు అందించి అప్పుల బాధ నుంచి బయట పడాలి అనుకుంటే వైసీపీ నాయకులు హంద్రీనీవాకు చుక్కనీరు ఇవ్వలేక పోయారు. పనులు చేసి ఉంటే కాలువకు సాగు నీరు వచ్చేది. బిందెలతో నీటిని పోసి మిరప పంటలను కాపాడుకున్నాము. హంద్రీనీవాకు సాగు నీరు అందించిన తరువాతనే ఓట్లు అడుగుతామన్న వైసీపీ నాయకులు ఆ మాటను మరిచిపోయారు.

- బొజ్జప్ప, రైతు, చీకలగుర్కి


చీకలగుర్కి పొలాల్లో పిల్లకాలువను తవ్వి వదిలేసిన దృశ్యం

ఐదేళ్లు గడిచినా రోడ్డు పనులు చేపట్టలేదు



గడేకల్లులో జాతీయ రహదారి పనులు నిలిపివేసి ఆరేళ్లవుతోంది. ఇప్పటి వరకూ ఎవరూ పట్టించుకోలేదు. ఎన్నో సార్లు ధర్నాలు, రాస్తారోకోలు చేసినా అధికార పార్టీ నాయకుల్లో చలనం రాలేదు. గత ఐదు సంవత్సరాలు రోడ్డును పట్టించుకోలేదు. దుమ్మూ, ధూళికి ప్రజలు రోగాల పాలవుతున్నా రు. రోడ్లు వేయిస్తామన్న నాయకులు ఐదేళ్లలో ఒక్కరు కూడా ఇటు వైపు తిరిగి చూడలేదు. ఇప్పుడు మాత్రం మేం అభివృద్ధి చేశాం. మాకు ఓటు వేయండి అంటూ వైసీపీ నాయకులు గ్రామాల్లో తిరుగుతున్నారు.

- చక్రవర్తి, గడేకల్లు


చీకలగుర్కి గ్రామం వద్ద దెబ్బతిన్న బ్రిడ్జి


మూతపడ్డ అనంతపురం డెయిరీ




పాడుబడిన నీటినిల్వ తొట్టెలు



అనంతపురం డెయిరీ ముఖద్వారం

అట్లుంది... జగన్ పాలన..!

టీడీపీ ప్రభుత్వంలో పాలవెల్లువ
రోజుకు లక్షల లీటర్ల పాలను సేకరించిన అనంతపురం డెయిరీ
ఆర్థిక సాధికారతను సాధించిన పాడి రైతులు
జగన్ రాగానే డెయిరీ మూత
'పాడి'రైతుల పొట్టకొట్టిన ప్రభుత్వం

అనంతపురం సెంట్రల్, మే 1: రైతులకు వ్యయసాయంతో పాటు పాడి అదనపు ఆదాయ వనరు. చాలామంది రైతులు అనంతపురం డెయిరీకి పాలు పోసి ప్రతివారం బిల్లులు పొందేవారు. తద్వారా పిల్లల చదవులు, ఇంటి అవసరాలను పాల డబ్బులతో తీర్చుకునేవారు. ఈ క్రమంలో టీడీపీ ప్రభుత్వంలో ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా పాలవెల్లువ పొంగిపొర్లిందని పాడిరైతులు గుర్తుచేసుకుంటున్నారు. ఒక్క చాన్స్ ఇవ్వండని బతిమాలిన జగన్‌కు ఓటేసి గెలిపిస్తే.. ఏకంగా డెయిరీనే మూతవేయించారని రైతులు మండిపడుతున్నారు. పాడిరైతుల కష్టాన్ని కార్పొరేట్‌కు అమ్ముకుని కోట్లు కొల్లగొట్టేందుకు అమూల్ సంస్థను తీసుకువచ్చిన జగన్.. తమ కడుపులు కొట్టారని వాపోతున్నారు. మరోసారి జగన్ అధికారంలోకి వస్తే డెయిరీ ఆస్తులను అమ్ముకుని జేబు నింపుకోవడం ఖాయమని పాడిరైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

32 బీఎంసీయూల ఏర్పాటు...

ఉమ్మడి జిల్లాలో 63 మండలాల వ్యాప్తంగా 32 బీఎంసీయూ (బల్క్ మిల్క్ కూలింగ్ యూనిట్)లను ఏర్పాటు చేశారు. యూనిట్ల పరిధిలోని గ్రామాల్లో పాడిరైతుల ద్వారా సేకరించిన పాలను ఎప్పటికప్పుడు బీఎంసీయూలకు తరలించి కూలింగ్ చేసేవారు. అక్కడి నుంచి ట్యాంకర్ల ద్వారా డెయిరీ ప్లాంట్‌కు రవాణాచేసేవారు. ప్రాసెస్‌ను పూర్తిచేసిన అనంతరం పాల ప్యాకెట్లను తయారుచేసి మార్కెట్‌కు తరలించేవారు. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత డెయిరీతోపాటు బీఎంసీయూలు మూతపడ్డాయి. దీంతో ఆర్థికంగా నష్టపోవడమే కాకుండా తమ కష్టార్జితంతో పోగుచేసిన రూ.కోట్ల విలువచేసే బీఎంసీయూ, డెయిరీ ప్లాంట్ యంత్రాలు, పరికరాలు తుప్పుపట్టాయని పాడిరైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సీఎంగా ప్రమాణస్వీకారం చేసిన జగన్ తన సామాజిక వర్గానికి చెందిన కొందరి వ్యక్తులకు పాల వ్యాపారంలో అడ్డుకాకూడదనే దురుద్దేశంతోనే డెయిరీని మూతయించారని రైతులు మండిపడుతున్నారు

పేదలకు మేని ఫెస్ట్

కూటమి మేనిఫెస్టోపై పలువురి హర్షం

వైసీపీ పాలనతో విసిగి పోయిన ప్రజలు నూతన ప్రభుత్వం కోసం ఎదురు చూస్తున్నారు. ఈక్రమంలోనే రాష్ట్రంలో సార్వత్రిక ఎన్నికలు జరగనున్నాయి. ఈ సమయంలో టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు, జనసేన వ్యవస్థాపకుడు పవన్ కల్యాణ్ తమ కూటమి అధికారంలోకి వస్తే చేయబోయే పనుల గురించి హామీ ఇస్తూ ఉమ్మడి మేనిఫెస్టో విడుదల చేశారు. ఈ మేనిఫెస్టో పట్ల జనం నుంచి సానుకూలత వ్యక్తం అవుతోంది.

- అనంతపురం సెంట్రల్

బస్సులో ఉచితంగా పోవచ్చు



నా బిడ్డకి బాగలేకుంటే పెద్దాసుపత్రికి వచ్చినాం. మా ఊరినుంచి అనంతపురం రావడానికి బస్సులో రూ.200 టికెట్ తీసుకున్నారు. తిరిగి పోవాలంటే మళ్లీ రూ.200 టికెట్‌కి పెట్టాలి. మాలాంటి పేద వాళ్ల ఈ చార్జీలు భరించలేము. చంద్రబాబు సీఎం అయినాక ఆడోళ్లందరూ ఉచితంగా బస్సుల్లో పోవచ్చంట కదా! మూడు గ్యాస్ సిలిండర్లు ఫ్రీగా ఇస్తామంటున్నారు. పింఛన్ రూ.4వేలకు పెంచుతామన్నారు. ఇవన్నీ వస్తే మాలాంటోళ్లకు మంచి జరుగుతుంది.

- వన్నూరమ్మ, యర్రగుంట

పిల్లలను బాగా చదివించవచ్చు..



అమ్మ ఒడి ఇస్తున్నామని చెబుతున్న మాటలన్నీ అబద్ధమే. నాకు ఇద్దరు పిల్లలుంటే ఒక్కరికి కూడా అమ్మఒడి రాలేదు. వలంటీర్‌ని అడిగి అడిగి సాలైపోయింది. ఎన్ని సార్లు సచివాలయం చుట్టూ తిరిగినా పట్టించుకోలేదు. కూలి పనులకెళ్లి చదివించుకుంటున్నాం. టీడీపీ, జనసేన ప్రభుత్వం వచ్చినాక ఇంట్లో ఎంత మంది ఉన్నా ఒక్కక్కరికి రూ.15వేలు ఇస్తారంట. దీంతో పిల్లలను బాగా చదివించవచ్చు. ఈ పథకం తొందరగా రావాలని మాలాంటి పేదవాళ్లందరూ ఎదురుచూస్తున్నారు.

- భాగ్యమ్మ, గులుగుండపల్లి

కార్మికులు బాగుపడుతారు



పెరిగిన ధరలతో నెల గడవాలంటే కనీసం రూ.30వేలు కావాలి. పనిదొరికితేగాని కూలిరాని మాలాంటి కార్మికులు చాలా ఇబ్బందులు పడు తున్నాము. గతంలో పనిముట్లు ఇచ్చేవారు. పిల్లల చదువులు, పెళ్లిలకు ఆర్థిక సాయమందించారు. స్వయం ఉపాధికి ఆర్థికసాయం, మహిళలకు నెలకు రూ.1500, కరెంట్ చార్జీల తగ్గింపు, పనిముట్ల అందజేత తదితర పథకాలు అమలుచేస్తామని చంద్రబాబు నాయుడు, పవన్ కల్యాణ్ కొత్త మేనిఫెస్టోను విడుదల చేశారు. వీళ్ల ప్రభుత్వం వచ్చి ఈ పథకాలు అమలైతే కార్మికులు బాగుపడుతారు.

- ఖాసీం, వడ్రంగి కార్మికుడు

రుణాలు, రాయితీల్లేవు..



మాలాంటి చిరువ్యాపారులు పెట్టుబడి పెట్టేందుకు రుణాలు, రాయితీలు ఇవ్వడంలేదు. స్వయం ఉపాధి పొందాలనుకునే వారికి ఈ రెండు చాలా అవసరం. పన్నులు, అద్దెలు, కరెంట్ బిల్లులు, ట్రాన్స్‌పోర్ట్ ఇలా ఖర్చులన్నీ తడిసి మోపెడవుతున్నాయి. స్వయం ఉపాధి కింద చిరువ్యాపారులను ప్రోత్సహిస్తామని, కార్పొరేషన్‌ల ఏర్పాటు, సబ్‌ప్లాన్‌కు నిధులు వంటి ఎన్‌డీఏ కమిటీ మేనిఫెస్టో అమలు కావాల్సిన అవసరముంది.

- అజయ్, చిరువ్యాపారి



తోపుదుర్తి ముఖద్వారం

ఊరు అంత ఇచ్చింది..
మీరేమి చేశారు..?



- కనీస సౌకర్యాలు కరువైన తోపుదుర్తి
- తాగునీటికి తప్పని తిప్పలు
- అస్తవ్యస్తంగా డ్రైనేజీ
- కలగానే 'తోపుదుర్తి' ప్రాజెక్టు
- రాప్తాడు ఎమ్మెల్యే సొంత గ్రామంలో సమస్యల తిష్ట



ప్రధాన వీధుల్లో నిల్వ ఉన్న మురుగు నీరు

రాప్తాడు నియోజకవర్గంలోని తోపుదుర్తి గ్రామానికి ప్రత్యేకత ఉంది. ఆ గ్రామ నాయకుల అసలు ఇంటి పేరు పక్కకుపోయి ఊరి పేరే ఇంటి పేరుగా మారింది. ఆ గ్రామం నుంచి సమితి అధ్యక్షుడు మొదలు.. ఎమ్మెల్యే, జడ్పీ చైర్‌పర్సన్ వరకు ఎన్నో పదవులు అనుభవించారు. సొంత గ్రామ అభివృద్ధిని ఏమాత్రం పట్టించుకున్న దాఖలాలు లేవు. కనీస సౌకర్యాలు లేక గ్రామస్థులు అవస్థలు పడుతున్నారు. ప్రస్తుత ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి ఎన్నో హామీలు ఇచ్చారు. వాళ్ల పార్టీనే అధికారంలో ఉన్నా తోపుదుర్తి కోసం చేసిందేమీ లేదని గ్రామస్థులు మండిపడుతున్నారు.

ఆత్మకూరు, మే 1 : రాప్తాడు నియోజకవర్గంలోని తోపుదుర్తికి ప్రత్యేకత ఉంది. ఆ గ్రామానికి చెందిన ప్రస్తుత ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డితో పాటు గతంలో ఎంతో మంది ప్రాతినిధ్యం వహించినా కనీస సౌకర్యాలు లేక గ్రామస్థులు అవస్థలు పడుతున్నారు. తోపుదుర్తి గ్రామ పంచాయతీగా ఏర్పాటయినప్పటి నుంచి సమస్యలు అలాగే ఉన్నాయి. తోపుదుర్తి కుటుంబీకులే పాలించినా అభివృద్ధిపై దృష్టి సారించలేదని గ్రామస్థులు మండిపడుతున్నారు. తాతల నుంచి మనవళ్ల వరకు.. గ్రామం నుంచి రాష్ట్రం వరకు ఎన్నో పదవులు అనుభవించినా గ్రామ రూపు రేఖలు మారలేదు. జిల్లా కేంద్రానికి సమీపాన ఉన్నా గ్రామ అభివృద్ధిలో వెనుకబడే ఉంది. రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి సొంత గ్రామం తోపుదుర్తిలో 950 కుటుంబాలు ఉన్నాయి. 3500 మంది జనాభా, 2800మంది ఓటర్లు ఉన్నారు. గ్రామంలో కనీస మౌలిక సదుపాయాలు కూడా లేవు. నీటి కష్టాలు నిత్యం తప్పడం లేదు. పారిశుధ్యం కూడా అంతంత మాత్రమే. గ్రామంలో అడిగేవారు లేరు. ప్రభుత్వ అధికారులు పట్టించుకోరు, పాలకులు ఇటువైపు చూడరు. గత ఎన్నికలు ముందు నా గ్రామం అంటూ ప్రచారంలో ఊదరగొట్టిన ప్రకాష్‌రెడ్డి తర్వాత పట్టించుకోలేదని గ్రామస్థులు మండిపడుతున్నారు.



పాఠశాలలో అసంపూర్తిగా నాడు నేడు పనులు

'తోపుదుర్తి' కుటుంబానికి వచ్చిన పదవులు

తోపుదుర్తి రామచంద్రారెడ్డి : సమితి అధ్యక్షుడు
తోపుదుర్తి భాస్కరరెడ్డి : మండల పరిషత్ అధ్యక్షుడు
తోపుదుర్తి కవిత : జిల్లా పరిషత్ చైర్‌పర్సన్
తోపుదుర్తి ఆత్మారామిరెడ్డి : సింగిల్‌విండో అధ్యక్షుడు
తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి : రాప్తాడు ఎమ్మెల్యే

వెంటాడుతున్న తాగునీటి సమస్య

తోపుదుర్తి గ్రామంలో తాగునీటి సమస్య తీవ్రంగా ఉంది. బీసీ కాలనీ, పీర్లచావిడి వీధి తదితర ప్రాంతాల్లో నీటి సమస్య అధికంగా ఉంది. పీర్లచావిడి వీధిలో నీటి ట్యాంకు వృధాగా ఉంది. అరకొర నీటితో కాలనీ వాసులు ఇబ్బంది పడుతున్నారు. బీసీ కాలనీకి నీటి సరఫరా చేయాల్సిన బోరు వ్యవసాయానికి వాడుకోవడంతో గ్రామంలో నీటికొరత అధికంగా ఉంది. సత్యసాయి ద్వారా వచ్చే అరకొర నీటితో సర్దుకుంటున్నారు. పాలకులు నిర్లక్ష్యం కారణంగా శాశ్వత పరిష్కారం లేక పోవడంతో ఇబ్బందులు తప్పడం లేదని కాలనీ వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



పీర్లచావిడి వీధిలో నిరుపయోగంగా తాగునీటి ట్యాంకు

అభివృద్ధికి నోచుకోని పాఠశాల

ప్రాథమిక పాఠశాల పరిస్థితి మరీ దారుణంగా తయారయింది. నాడు-నేడు ద్వారా చేపట్టిన పనులు అసంపూర్తిగానే ఉన్నాయి. పాలకులు పట్టించుకోకపోవడంతో పాఠశాల అభివృద్ధి నిలిచిపోయింది. అదనపుగది నిర్మాణం అసంపూర్తిగానే ఉంది. విద్యార్థులకు తగిన సౌకర్యాలు కల్పించలేదు.

అసంపూర్తిగా జగనన్న కాలనీ

జగన్న కాలనీ అసంపూర్తిగానే ఉంది. 200 కుటుంబాలుకు పట్టాలు మంజూరు చేసినా 50 మంది వరకు ఇళ్లు పూర్తి చేసుకున్నారు. మరో 36 మందికి ఎమ్మెల్యే రాంక్రీట్ సంస్థ నిర్మాణం చేపట్టగా అవి కూడా అసంపూర్తిగానే ఉన్నాయి. సొంత గ్రామంలోనే ఇళ్లు పూర్తిచేయని ఆయన రాష్ట్రంలో ఎన్ని ఇళ్లు పూర్తి చేశారని విమర్శిస్తున్నారు.

కాగితాల్లోనే తోపుదుర్తి ప్రాజెక్టు

పెద్ద చెరువు, చిన్న చెరవు స్థానంలో తోపుదుర్తి ప్రాజెక్టు కలగానే మిగిలిపోయింది. ఐదేళ్లలో ఊదర గొట్టడం తప్ప తట్టెడు మట్టి తీసింది లేదు. కనీసం వెయ్యి ఎకరాలు భూసేకరణ చేయాల్సి ఉండగా.. ఒక్క ఎకరం కూడా సేకరించలేదు. గ్రామానికి ప్రాజెక్టు నిర్మించి అంకితం చేస్తామని హామీ ఇచ్చి మరోసారి ఎమ్మెల్యేగా నామినేషన్ వేసినా అతీగతి లేదని స్థానికులు విమర్శిస్తున్నారు.

అస్తవ్యస్తంగా డ్రైనేజీ

వీధుల్లో మురికినీరు రోడ్లపై పారడంతో ప్రజలు చీదరించుకుంటున్నారు. రెడ్డి వీధి, ముత్యాలమ్మగుడి, పీర్లచావి వీధి, పలు వీధుల్లో మురికి నీరు నిల్వ ఉండి దుర్వాసన వెదజల్లుతోంది. ఎమ్మెల్యే ఇంటి సమీపాన డ్రైనేజీ లేక మురికి నీరు రోడ్లపై పారి దుర్వాసన వస్తోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బీసీ కాలనీలో ప్రధాన రోడ్లుకు డ్రైనేజీలు ఏర్పాటు చేయక పోవడంతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారు.



డ్రైనేజీ లేక పోవడంతో రోడ్లపై పారుతున్న మురుగు నీరు

ఊరందరిదీ ఒకే మాట



మా గ్రామంలో అందరు వ్యవసాయంతోనే బతుకుతున్నాం. ఏదైనా ఎలక్షన్ వస్తే గ్రామానికి చెందిన ప్రజలు, రైతులందరిదీ ఒకటే మాట. దానికి కట్టుబడి ఓటేస్తాం. నాకు ఓటు హక్కు వచ్చినప్పటి నుంచి గడిచిన 20 ఏళ్ల వరకు ఎలక్షన్‌లు వస్తే పోటీ చేసే అభ్యర్థులు మొదట గ్రామ రచ్చకట్ట వద్దకు వచ్చి మీ గ్రామంలో సమస్య లు పరిష్కరిస్తాం. మీ అందరూ మాకు ఓట్ల వేయాలని అడిగేవారు. తరువాత ప్రజలు, రైతులు అందరూ కలిసి మాట్లాడి ఫలానా వ్యక్తికి ఓట్లు వేద్దామని నిర్ణయించేవారు. వారు చెప్పినట్లే మిగతా గ్రామస్థులు వినేవారు. ఇప్పటి రాజకీయాలు చాలా దారుణంగా మారాయి. డుబ్బుకు, సారాకు లొంగి ఓట్లు వేస్తున్నారు. గతంలో గెలిచినవారు గ్రామంలోకి వచ్చి ఇచ్చిన హామీలను నెలవేర్చేవారు. ఇప్పుడు గెలిచాక గ్రామం మొఖం కూడా చూడటం లేదు.

- శింగనమల

ఉక్కిరిబిక్కిరి
అంగన్‌వాడీ కేంద్రాలకు కరెంట్ కట్



అంగన్‌వాడీ సెంటర్‌లో తిరగని ఫ్యాను

ఎండలు మండిపోతున్నాయి. ఉక్కపోతతో జనాలు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. చిన్నారులు, వృద్ధులైతే ఎప్పుడు పడిపోతారో అన్నట్లుగా పరిస్థితి ఉంది. ఇలాంటి సమయంలో బకాయిలు చెల్లించలేదని అంగన్‌వాడీ కేంద్రాలకు విద్యుత్‌శాఖ అధికారులు కరెంట్ కట్ చేశారు. ఒక్కో అంగన్‌వాడీ కేంద్రానికి వేలల్లో విద్యుత్ బకాయిలు ఉండటంతో విద్యుత్‌శాఖ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు కరెంట్ కనెక్షన్లు కట్ చేశారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో విద్యుత్ సౌకర్యం లేకపోవడంతో ఉక్కపోతతో చిన్నారులు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో ఫ్యాన్లు తిరగక పోతే చిన్నారులు తట్టుకోలేకపోతున్నారు. మండలంలోని దేవగిరిక్రాస్, నేమకల్లు గ్రామాలలో ఉన్న అంగన్‌వాడీ కేంద్రాల్లో విద్యుత్ సౌకర్యం లేకపోవడంతో ఫ్యాన్లు తిరగకుండా ఆగిపోయాయి. దీంతో ఆ చిన్నారులు ఉక్కపోతతో అల్లాడిపోతూ కేంద్రాల్లో ఉండకుండా ఇంటికి వెళ్లి పోతున్నారు.

-బొమ్మనహాళ్



సత్యసాయి నివాసం యజుర్ మందిరం

పుట్టపర్తి అంటే ప్రపంచ చిత్ర పటంలోనే ప్రత్యేక గుర్తింపు కలిగి ఉంది. సత్యసాయిబాబా ఆధ్యాత్మిక ప్రసంగాలతో ఎందరో విదేశీ భక్తులను సొంతం చేసుకున్నారు. ఆయన సేవలు ప్రపంచ స్థాయిలో ఉండటంతో పుట్టపర్తి కీర్తి నలు దిశలా వ్యాపించింది. సూపర్‌స్పెషాలిటీ ఆసుపత్రి, ఇండోర్ స్టేడియం, విమానాశ్రయం, నక్షత్రశాల.. ఇలా ఎన్నో ప్రత్యేకతలు సంతరించుకుంది. వైసీపీ ప్రభుత్వం వచ్చాక పుట్టపర్తిని జిల్లా కేంద్రంగా చేశారు కానీ అభివృద్ధిని ఏమాత్రం పట్టించుకోలేదు. దాదాపు అన్ని ప్రభుత్వ కార్యాలయాలు అద్దె భవనాల్లోనే నడుస్తున్నాయి.



ఆధ్యాత్మిక ప్రపంచం



ఇండోర్ స్టేడియం

- అంతర్జాతీయ స్థాయిలో సత్యసాయి సేవలు
- విద్య, వైద్యంలో ప్రత్యేకత
- భక్తుల కోసం విమానాశ్రయం
- అపర భగీరథుడిగా నిలిచిన బాబా
- జిల్లా కేంద్రమైనా పుట్టపర్తిలో కానరాని అభివృద్ధి

నియోజకవర్గ చరిత్ర



పుట్టపర్తి, మే 1 : సత్యసాయి అవతరించిన పుట్టపర్తి ప్రపంచంలోనే ప్రత్యేక గుర్తింపు పొందింది. అరవై సంవత్సరాల క్రితం వందలోపు గృహాలున్న చిన్న కుగ్రామం. సత్యసాయి బోధనలు, ఆధ్యాత్మిక ప్రసంగాలతో ప్రపంచస్థాయి కీర్తి గడించింది. సత్యసాయి సేవలను గుర్తించి పునర్విభజన సందర్భంగా 2009లో పుట్టపర్తి నియోజకవర్గాన్ని ఏర్పాటు చేశారు. గోరంట్ల, నల్లమాడ నియోజకవర్గాలను రద్దుచేసి వీటి పరిధిలో ఉన్న పుట్టపర్తి, బుక్కపట్నం, కొత్తచెరువు, నల్లమాడ, ఓబుళదేవరచెరువు, అమడగూరు మండలాలను కలుపుతూ నియోజకవర్గాన్ని ఏర్పాటు చేశారు. గ్రామపంచాయతీగా ఉన్న పుట్టపర్తిని 2011 మున్సిపాలిటీగా అప్‌గ్రేడ్ చేశారు. 11 సంవత్సరాల తర్వాత పుట్టపర్తిని జిల్లా కేంద్రంగా చేశారు. దీంతో పుట్టపర్తికి మరింత గుర్తింపు వచ్చింది. నియోజకవర్గంలో 2.52 లక్షల జనాబా ఉండగా.. 2,09,345 మంది ఓటర్లు ఉన్నారు. ఇందులో 1,03,405 మంది పురుషులు, 1,05,928 మహిళా ఓటర్లు ఉన్నారు. నియోజకవర్గంలో బీసీ ఓటర్లదే ఆధిక్యత. 46వేల హెక్టార్ల సాగుభూమి ఉంది. వ్యవసాయమే ప్రధాన జీవనాధారం. వేరుశనగ, వరి, మొక్కజొన్న, ప్రధాన పంటలు. వర్షాధారంతో పంటలు సరిగా పండక ఎక్కువ మంది రైతులు వ్యవసాయాన్ని వదులుకుని కర్ణాటకకు వలస వెళ్లారు.

విశేషాల పుట్ట

పుట్టపర్తి నియోజకవర్గంలో అనేక విశేషాలు ఉన్నాయి. ఇందులో రాయలసీమలోనే అతిపెద్ద బుక్కపట్నం చెరువు ఉంది. 3,700 ఎకరాల ఆయకట్టుకు నీరందిస్తోంది. నియోజకవర్గంలో దాదాపు 17వేల హెక్టార్లు అటవీ ప్రాంతం విస్తరించి ఉంది. సత్యసాయి పేరిట ఎయిర్‌పోర్టు, రైల్వేస్టేషన్, ఆంధ్రప్రదేశ్‌లోనే అతిపెద్ద మొత్తంలో విదేశీ మారక ద్రవ్యాన్ని అందచేస్తూ 157దేశాల నుంచి విదేశీ భక్తులను ఆకర్షిస్తూ పుట్టపర్తి ప్రత్యేకతను చాటుతోంది. అత్యాధునిక వైద్య సదుపాయాలతో సత్యసాయి బాబా సూపర్‌స్పెషాలిటీ హాస్పిటల్ నిర్మాణం ద్వారా అత్యంత ఖరీదైన వైద్యాన్ని ఉచితంగా అందిస్తున్నారు. చిత్రావతి నది ప్రవహిస్తోంది. టీడీపీ ప్రభుత్వం హయాంలో బుక్కపట్నం మండలం మారాల వద్ద ఒక టీఎంసీ నీటి పరిమాణంతో మారాల రిజర్వాయర్ నిర్మించారు. చిత్రావతిపై చెక్‌డ్యాం నిర్మాణంతో పుట్టపర్తి దాహార్తి తీరింది. అప్పటి మంత్రి పల్లె రఘునాథరెడ్డి కృషితో పుట్టపర్తికి తాగునీటి అవసరాలు శాశ్వతంగా పరిష్కారమయ్యాయి.

సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి

పేదలందరికి అతి ఖరీదైన వైద్యాన్ని ఉచితంగా అందించేందుకు 1992లో సత్యసాయి సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిని నిర్మించారు. పుట్టపర్తి, బెంగుళూరు ఆసుపత్రుల ద్వారా సుమారు 25లక్షల మందికి పైగా ఉచిత వైద్యాన్ని అందించి సత్యసాయి వైద్యో నారాయణ అనే ఖ్యాతి గడించారు.

అపర భగీరథుడు సత్యసాయి

గ్రామీణ ప్రాంత ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందించేందుకు 1995లో అప్పటి ప్రధాని పీవీ నరసింహారావు చేతులు మీదుగా తాగునీటి ప్రాజెక్టును ప్రారంభించారు. పుట్టపర్తి నియోజకవర్గానికే కాక జిల్లాలోని 700 గ్రామాలకు తాగు నీరు అందిస్తూ సత్యసాయి అపర భగీరథుడిగా నిలిచారు.

నాటి గొల్లపల్లే నేటి పుట్టపర్తి

పుట్టపర్తిని నాడు గొల్లపల్లిగా పిలిచేవారు. వంద గృహాలకు లోపే ఉన్న గొల్లపల్లిలో పుట్టలు ఎక్కువగా ఉండేవని పూర్వీకులు చెబుతున్నారు. ఆచరణలో గొల్లపల్లి కాస్తా పుట్టపర్తిగా మారింది. సత్యసాయి అవతరణతో పుట్టపర్తి ఆధ్యాత్మిక కేంద్రంగా అవతరించింది. ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు పొందింది.

భక్తుల కోసం ఎయిర్‌పోర్టు

సత్యసాయి దర్శనానికి వచ్చే భక్తుల కోసం మూడు దశాబ్దాల క్రితమే విమానాశ్రయం నిర్మించారు. విదేశీ భక్తులు ముంబాయి నుంచి నేరుగా పుట్టపర్తిలో దిగే విధంగా రవాణా సౌకర్యం కల్పించారు. అప్పట్లో ముంబాయి- పుట్టపర్తి, పుట్టపర్తి-చెన్నై విమాన సర్వీసులు నడిచేవి.

జిల్లా కేంద్రంగా ఏర్పాటు

జిల్లాల పునర్విభజనలో భాగంగా 2022 ఏప్రిల్ 4న శ్రీసత్యసాయి పేరిట కొత్తజిల్లా ఆవిర్భవించింది. దీంతో పుట్టపర్తికి మరింత గుర్తింపు వచ్చినట్లయింది.

పుట్టపర్తి తొలి ఎమ్మెల్యే 'పల్లె'



పుట్టపర్తి ప్రథమ ఎమ్మెల్యేగా పల్లె రఘునాథరెడ్డి గెలుపొందారు. పుట్టపర్తి నియోజకవర్గం 2009 ఏర్పడింది. ఆయన రెండు మార్లు శాసనసభ్యుడిగా ఎన్నికయ్యారు. 1999లో మొదటిసారి ఆయన నల్లమాడ ఎమ్మెల్యేగా గెలుపొందారు. రాజకీయాల్లోకి రాక ముందు అనంతపురం ఎస్ఎస్‌బీఎన్ కళాశాలలో 18 సంవత్సరాలు లెక్చరర్‌గా పనిచేశారు. తర్వాత విద్యాసంస్థలు స్థాపించి ఉమ్మడి జిల్లాలో దాదాపు 50 విద్యాసంస్థలను నడుపుతూ లక్షల మంది విద్యార్థులకు విద్యనందించారు.

గోరంట్ల ఎమ్మెల్యేలు

1957	పూల వెంకటరమణప్ప	కాంగ్రెస్
1966	సోమగట్ట బయ్యపురెడ్డి	కాంగ్రెస్
1967	పద్మాభాస్కర్‌రెడ్డి	కాంగ్రెస్
1972	పాముదుర్తి రవీంద్రరెడ్డి	కాంగ్రెస్
1978	జి. బయ్యపురెడ్డి	కాంగ్రెస్
1983	డాక్టర్ వి. కేశన్న	టీడీపీ
1985	డాక్టర్ వి. కేశన్న	టీడీపీ
1989	పాముదుర్తి రవీంద్రరెడ్డి	కాంగ్రెస్
1995	నిమ్మల కిష్టప్ప	టీడీపీ
1999	నిమ్మల కిష్టప్ప	టీడీపీ
2004	పాముదుర్తి రవీంద్రరెడ్డి	కాంగ్రెస్

నల్లమాడ ఎమ్మెల్యేలు

1955	బయ్యపురెడ్డి	కాంగ్రెస్
1962	వై. పాపిరెడ్డి	స్వతంత్రుడు
1967	కె. రామచంద్రారెడ్డి	కాంగ్రెస్
1972	అగిశం వీరప్ప	కాంగ్రెస్
1978	అగిశం వీరప్ప	కాంగ్రెస్ ఐ
1983	కె. రామచంద్రారెడ్డి	టీడీపీ
1985	సద్దేపల్లి వెంకటరెడ్డి	టీడీపీ
1989	అగిశం వీరప్ప	కాంగ్రెస్
1994	టీడీ నాగరాజరెడ్డి	టీడీపీ
1999	పల్లె రఘునాథరెడ్డి	టీడీపీ
2004	కడపల మోహన్‌రెడ్డి	కాంగ్రెస్

హ్యాట్రిక్ ఎమ్మెల్యేలు

గోరంట్ల, నల్లమాడ, పుట్టపర్తి నియోజకవర్గాల్లో అగిశం వీరప్ప, పాముదుర్తి రవీంద్రరెడ్డి మూడు మార్లు ఎమ్మెల్యేలుగా ఎన్నికయ్యారు. అగిశం వీరప్ప, నిమ్మల కిష్టప్ప, పద్మాభాస్కరరెడ్డి ఉమ్మడి రాష్ట్రంలో కేబినెట్ మంత్రులుగా పనిచేశారు. పల్లెరఘునాథరెడ్డి మంత్రిగా, చీఫ్ విప్‌గా, ఎమ్మెల్సీగా పనిచేశారు. కె.రామచంద్రారెడ్డి నల్లమాడ నుంచి రెండుసార్లు ఎమ్మెల్యేగా, హిందూపురం నుంచి ఒకసారి ఎంపీగా గెలుపొందారు.



కల్పవృక్షం

ప్రధాన సమస్యలు

పుట్టపర్తి నియోజకవర్గంలో సమస్యలు రాజ్యమేలుతున్నాయి. వైసీపీ ప్రభుత్వం రెండేళ్ల క్రితం శ్రీసత్యసాయి జిల్లాను ఏర్పాటు చేసింది. అభివృద్ధి మాత్రం శూన్యం. పరిశ్రమల ఏర్పాటు కోసం వందల ఎకరాల భూమిని సేకరించినా ఒక్క పరిశ్రమ వచ్చిన దాఖలాలు లేవు. పట్టణంలో భూగర్భ డ్రైనేజీ సమస్య నెలకొంది. బుక్కపట్నంచెరువు ముంపు రైతులకు పరిహారం ఇస్తామంటూ ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి ఇచ్చిన హామీ.. హామీగానే మిగిలిపోయింది. బుక్కపట్నంలో ఐదుసంవత్సరాలుగా నిర్మాణంలో ఉన్న డిగ్రీ కళాశాల భవనం పూర్తి కాలేదు. కొత్తచెరువు మండలం ఇరగంపల్లి తలమర్ల రోడ్లకు కంకర వేసి వదిలేశారు. కొత్తచెరువు గోరంట్లపల్లి రోడ్డుకు నిధులు మంజూరైనా పనులు పూర్తికాలేదు. బాలికల వసతిగృహం నిర్మించి దశాబ్దాలు గడిచినా వాడుకలోకి రాలేదు. పీహెచ్ స్థాయినుంచి సీహెచ్ స్థాయికి ఆసుపత్రిని అప్‌గ్రేడ్ చేశారు. రూ.3.6 కోట్లు నిధుల మంజూరైనా పనులు పూర్తికాలేదు. అమడగూరు మండలంలో నల్లగుట్టపల్లి కంకరతేలిపోయిన రహదాని పూర్తి చేయలేకపోయారు. మండల కేంద్రాల నుంచి గ్రామాలకు రోడ్డు సౌకర్యం సరిగాలేక ప్రజలు ఇబ్బందుల పడుతున్నారు. జిల్లా కేంద్రంలో మున్సిపల్ కార్యాలయానికి స్థల సేకరణ చేస్తూనే ఉన్నారు. జిల్లా కేంద్రం ఏర్పడి రెండు సంవత్సరాలు గడిచినా ప్రభుత్వ కార్యాలయాలకు స్థల సేకరణలేదు. అద్దె భవనాల్లోనే ప్రభుత్వ కార్యాలయాలు కొనసాగుతున్నాయి.

పుట్టపర్తి ఎమ్మెల్యేలు

2009లో టీడీపీ అభ్యర్థి పల్లె రఘునాథరెడ్డి, కాంగ్రెస్ అభ్యర్థి కడపల మోహన్‌రెడ్డిపై 1021ఓట్లతో గెలుపొందారు. 2014 ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థి పల్లె రఘనాథరెడ్డి వైసీపీ అభ్యర్థి కొత్తకోట సోమశేఖర్‌రెడ్డిపై 6,964 ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు. 2019 ఎన్నికల్లో వైసీపీ అభ్యర్థి దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి టీడీపీ అభ్యర్థి పల్లె రఘునాథరెడ్డిపై 31,255 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు.

వందల ఏళ్లనాటి ఆలయం..



అమడగూరులో వెలసిన చౌడేశ్వరి అమ్మవారి ఆలయానికి వందల ఏళ్ల చరిత్ర ఉన్నట్లు పూర్వీకులు పేర్కొంటున్నారు. పూర్వం వడిరాజులు వక్కల వ్యాపారం కోసం వచ్చేవారు. అప్పట్లో తమ కుమార్తె మూడేళ్లపాపను అమడగూరు అమ్మగుడిలో వదిలి వెళ్లేవారు. తిరగి వచ్చిన తర్వాత చిన్నారి కనిపించకపోతే పాప కోసం వెతికి అలసిపోగా అమడగూరు అమ్మ మీపాపనాలో ఐక్యమైందని చౌడేశ్వరిగా పూజలు అందుకుంటుందని ప్రతి యేడు పూజలు చేయాలని అమ్మవారు తెలిపినట్లు పూర్వీకులు పేర్కొంటున్నారు.



యూనివర్సిటీ భవనం

సత్యసాయి విద్యాలయం

విలువలతోకూడిన విద్యను అందించడానికి సత్యసాయి నాలుగుదశాబ్దాల క్రితం శ్రీసత్యసాయి యూనివర్సిటీని ఏర్పాటు చేశారు. యూనివర్సిటీ పరిధిలో అనంతపురం మహిళా కళాశాల, ప్రశాంతినిలయం క్యాంపస్, కర్ణాటకలోని ముద్దనహళ్లి, బెంగుళూరులోని బృందావన్ క్యాంపస్‌ల ద్వారా కొన్ని లక్షల మందికి విద్యనందించి దేశంలోనే గుర్తింపు పొందిన విద్యాసంస్థగా పేరు గాంచింది.



సర్వధర్మ స్తూపం


ఓటు వేయకుంటే నేరమే !



మన దేశంలో ఓటు వేసినా, వేయకున్నా పట్టించుకునేవారు ఎవరూ లేరు. కానీ కొన్ని దేశాల్లో ఓటు వేయకపోవడాన్ని నేరంగా పరిగణిస్తారు. ఆస్ట్రేలియాలో ఓటు వేయకుంటే చిన్నపాటి నేరమే. అందుకు తగ్గ కారణం, అక్కడి ప్రభుత్వానికి చూపాల్సిందే. లేదంటే రూ.వెయ్యి జరిమానా చెల్లించాలి. లేదా నేరస్తుడిగా పరిగణిస్తారు. అర్జెంటినాలో ఓటు వేయనివారికి సంవత్సర కాలం ప్రభుత్వ పథకాలు తొలగిస్తారు. పెరూ దేశంలో ఓటు వేయనివారికి పెద్ద శిక్ష అమలు చేస్తారు. వారి డ్రైవింగ్ లైసెన్సు రద్దు చేస్తారు. బెల్జియంలో ఓటు హక్కు వినియోగించుకోనివారిని కోర్టులో హాజరు పరుస్తారు. నాలుగు పర్యాయాలు ఓటు వేయనివారికి పదేళ్లపాటు ఓటు హక్కు రద్దు చేస్తారు. అకారణంగా ఓటు వేయనివారు ప్రభుత్వ ఉద్యోగ అర్హత కోల్పోతారు. బొలీవియాలో ఓటు వేయని ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు ఇవ్వరు. బ్రెజిల్‌లో ఓటు వేయనివారికి జరిమానా విధిస్తారు. గ్రీస్, ఈజిప్టు దేశాల్లో ఓటు హక్కు వినియోగించుకోని వారిని కోర్టులో హాజరుపరుస్తారు. న్యాయస్థానంలో సరైన కారణం చూపనివారిని జైలుకు పంపుతారని ఆయా దేశాల్లో ఉన్న ఎన్ఆర్ఐలు చెబుతున్నారు.

- కదిరి అర్బన్

గుడిలో గూడు పురాణి !



యాడికి: రాయలచెరువులోని మాణిక్య రంగనాథస్వామి ఆలయంలో బుధవారం వైసీపీ నాయకులు రహస్య సమావేశం నిర్వహణకు పన్నాగం పన్నారు. ఇటీవల రాజీనామా చేసిన వలంటీర్లను, మరికొందరు వైసీపీ వారిని అక్కడకు రప్పించి సమావేశపరిచారు. సమావేశానికి స్థానిక వైసీపీనేతతో పాటు ఇతర ప్రాంతాలకు చెందిన మరో ఇద్దరు కీలక వైసీపీ నాయకులు వచ్చినట్లు సమాచారం. ఈ విషయం బయటకు రావడంతో మీడియా వారు వస్తారని సమావేశాన్ని వైసీపీ నాయకులు అర్ధంతరంగా నిలిపివేసి సమీపంలో ఉన్న ఒక ప్రైవేట్ పాఠశాలలో నిర్వహించారు. ఎన్నికలు సమీపిస్తుండటంతో రాజీనామా చేసినా, గతంలో తమ పరిధిలోని ఓటర్లను కలవడం, వారు వైసీపీకి ఓట్లు వేసే విధంగా ప్రలోభపరచడంపై చర్చించినట్లు గుసగుసలాడుతున్నారు. ఓటర్లకు నగదు పంపిణీ బాధ్యతలను కూడా రాజీనామా చేసిన వలంటీర్లకు అప్పగించినట్లు సమాచారం. ఈ పని చేసినందుకుగాను వారికి తగిన పారితోషికం ఇస్తామని చెప్పినట్లు స్థానికులు చర్చించుకుంటున్నారు.




చంద్రబాబు, పవన్ కళ్యాణ్ చిత్రపటాలకు క్షీరాభిషేకం చేస్తున్న దగ్గుబాటి, వెంకటశివుడు యాదవ్, నాయకులు, ప్రచారంలో పాల్గొన్న దగ్గుబాటి శ్రీలక్ష్మి

కూటమి మేనిఫెస్టోతో వైసీపీ డీలా

కూటమి అనంత అర్బన్ ఎమ్మెల్యే అభ్యర్థి దగ్గుబాటి ప్రసాద్

అనంతపురం అర్బన్, మే 1: కూటమి మేనిఫెస్టోతో వైసీపీ నాయకులు డీలా పడ్డారని కూటమి అనంత అర్బన్ ఎమ్మెల్యే అభ్యర్థి దగ్గుబాటి వెంకటేశ్వరప్రసాద్ పేర్కొన్నారు. బుధవారం స్థానిక శ్రీనగర్ కాలనీలోని అనంతపురం అర్బన్ టీడీపీ కార్యాలయం వద్ద దగ్గుబాటి ఆధ్వర్యంలో చంద్రబాబు, పవన్ కళ్యాణ్ చిత్ర పటాలకు నాయకులు క్షీరాభిషేకం చేశారు. దగ్గుబాటి ప్రసాద్ మాట్లాడుతూ... సూపర్ సిక్స్ పథకాలతో ఇప్పటికే విశేషంగా ప్రజల ఆదరణ లభిస్తోందన్నారు. తాజాగా విడుదల చేసి మేనిఫెస్టో సమగ్రంగా, సంపూర్ణంగా ఉందన్నారు. బీసీలకు రక్షణ చట్టం, బీసీల సబ్ ప్లాన్ ద్వారా ఆ వర్గాలను ఆదుకోవడం జరుగుతుందన్నారు. రాష్ట్రంలో నిరుత్సాహంలో ఉన్న నిరుద్యోగ యువత కలలు సాకారం చేసేలా మేనిఫెస్టో ఉందన్నారు. జగన్‌రెడ్డి ల్యాండ్ టైటిలింగ్ యాక్టును అమల్లోకి తెచ్చి భూములు కాజేసేం దుకు కుట్ర చేశారని, అధికారంలోకి రాగానే ఆ యాక్టును రద్దు చేస్తామని చంద్రబాబు హామీ ఇచ్చారన్నారు. ఇప్పటికే తమ విజయం ఖరారైం దని, ఈ మేనిఫెస్టో విడుదల తర్వాత తమ మెజార్టీ భారీ స్థాయిలో ఉండబోతోందని ఆశాభా వం వ్యక్తం చేశారు. టీడీపీ జిల్లా అధ్యక్షుడు వెంకటశివుడు యాదవ్ మాట్లాడుతూ... డబుల్ ఇంజన్ సర్కారులో ఏపీలో సుపరిపాలన అంది స్తామన్నారు. కూటమి మేనిఫెస్టోతో అన్ని వర్గాల కు న్యాయం జరుగుతుందన్నారు. కూటమి ఎమ్మె ల్యే, ఎంపీ అభ్యర్థులకు ఓట్లు వేసి అత్యధిక మెజా ర్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు సందిరెడ్డి శ్రీనివాసులు, మాజీ మేయర్ స్వరూప, నాయకులు ప్రకాష్ నాయుడు, బుగ్గయ్య చౌదరి, కూచి హరి, నెట్టెం బాలకృష్ణ, లక్ష్మీనరసింహ, గోపాల్ గౌడ్, సంగా తేజస్విని, విజయశ్రీరెడ్డి, బల్లా పల్లవి, వడ్డే భవాని, సరళ, వసుంధర, లక్ష్మీనాయుడమ్మ పాల్గొన్నారు.

టీడీపీకి ఓటుతోనే అనంత అభివృద్ధి

అనంతపురం నగరంలో అభివృద్ధి చెందాలంటే... టీడీపీకి ఓటు వేయాలని దగ్గుబాటి ప్రసాద్ పేర్కొన్నారు. బుధవారం స్థానిక 13, 14, 20, 21 డివిజన్లల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మున్నా నగర్‌లో రాయలసీమ బలిజ సంఘం యువజన అధ్యక్షుడు రమేష్ ఆధ్వర్యంలో భారీ గజమాలతో సత్కరించారు. మరికొన్ని కాలనీల్లో ఆయనపై పూల వర్షం కురిపిస్తూ.. హారతులు పట్టారు. స్థానికంగా ఇంటింటికి తిరిగి మేనిఫెస్టో పథకాలను ప్రజలకు వివరిస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు. దగ్గుబాటి ప్రసాద్ మాట్లా డుతూ... ఎమ్మెల్యే అనంత నిత్యం అసత్యాలు ప్రచారం చేస్తూ ప్రజలను మరో సారి మభ్యపెట్టేందుకు కుట్రలు పన్నుతున్నారన్నారు. అనంత నగరంలో వేల కోట్లు అభివృద్ధి చేశా మం టూ ఎమ్మెల్యే అబద్ధాలు చెప్పడం దారుణ మన్నారు. టీడీపీ హయాంలో మంజూరైన జాతీయ రహదారి విస్తరణ పనులు చేయడం తప్పా ఏం ఒరగబెట్టారో సమాధానం చెప్పా లన్నారు. నగరంలో ఎక్కడ చూసినా సమస్యలు తాండవిస్తున్నాయని, ప్రజల కనీస అవసరాలు తీర్చలేని దుస్థితిలో ఎమ్మెల్యే ఉండిపోయారని అన్నారు. ఇలాంటి అసమర్థ పాలనకు ముగింపు పలికేందుకు ప్రజలంతా సిద్ధంగా ఉన్నారన్నారు. కార్యక్రమంలో షరీన, సరోజమ్మ, కురబ నారాయ ణస్వామి, చెరుకూరి శివ, మారుతీ చౌదరి, లక్ష్మీప్రసాద్, ఇమ్రాన్ షేక్, నాగేంద్ర పాల్గొన్నారు.



మున్నా నగర్‌లో గజమాలతో సత్కరిస్తున్న దృశ్యం

దగ్గుబాటి శ్రీలక్ష్మి ప్రచారం

అనంతపురం నగరంలోని 9, 10, 28వ డివిజన్లల్లో బుధవారం అనంత అర్బన్ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి దగ్గుబాటి సతీమణి దగ్గుబాటి శ్రీలక్ష్మి ప్రచారం చేశారు. దగ్గుబాటి ప్రసాద్‌కు ఓటు వేసి గెలిపించాలని కోరారు.

అసమర్థ ఎమ్మెల్యే.. ప్రకాష్‌రెడ్డి

కూటమి రాప్తాడు ఎమ్మెల్యే అభ్యర్థి పరిటాల సునీత




పాలబావిలో మాట్లాడుతున్న పరిటాల సునీత, పార్టీలోకి చేరిన పాముర్రాయి గ్రామస్థులతో మాజీ మంత్రి

రాప్తాడు, మే 1: గ్రామీణ ప్రాంతాలకు రోడ్లు వేయించలేని అసమర్థ ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి అని మాజీ మంత్రి కూటమి రాప్తాడు ఎమ్మెల్యే అభ్యర్థి పరిటాల సునీత ధ్వజమెత్తారు. మండ లంలోని పాలబావి, ఎం. చెర్లోపల్లి, చాపట్ల, గొల్లపల్లి, హంపాపురం గ్రామాల్లో బుధవారం నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఆమె మాట్లాడారు. టీడీపీ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు మరూరు నుంచి ఎం. చెర్లోపల్లి, పాలబావి గ్రామాల మీదుగా మారెమ్మ ఆలయం వరకూ రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేయించామన్నారు. పనులు మొదలు పెట్టాక వైసీపీ అధికారంలోకి వచ్చిందన్నారు. ఎమ్మెల్యే సోదరులు కాంట్రా క్టర్‌ను డబ్బులు డిమాండ్ చేయడంతో ఆ కాంట్రాక్టర్ రోడ్డు వేయకుండా వదిలేశార న్నారు. ఎమ్మెల్యేకు గ్రామాలు అభివృద్ధి చెందడం ఇష్టం లేదని, అందువల్లే రోడ్డు వేయించలేదని అన్నారు. టీడీపీ అధికారం లోకి రాగానే గ్రామాలకు రోడ్డు వేయించి చెరు వులకు నీరు కూడా అందిస్తామన్నారు. ఎన్నికల్లో టీడీపీని భారీ మెజార్టీతో గెలిపించి.. తోపు సోదరులను తరిమికొడదామన్నారు. కార్య క్రమంలో మండల ఇన్‌చార్జ్ ధర్మవరపు మురళి, మాజీ జడ్పీటీసీ ఈశ్వరయ్య, నంబూరి రమణ, ఎంపీటీసీ రవి, కన్వీనర్ కొండప్ప, ప్రధాన కార్యదర్శి శ్రీనివాసులు, గంగలకుంట రమణ, మాజీ కన్వీనర్ నారాయణస్వామి పాల్గొన్నారు.

వైసీపీ నుంచి టీడీపీలోకి...

అనంతపురంరూరల్ : నగరంలోని మాజీ మంత్రి క్యాంపు కార్యాలయంలో అనంతపురం రూరల్ మండలం పాముర్రాయి గ్రామానికి చెందిన 13 కుటుంబాలు, తాటిచెర్ల గ్రామానికి చెందిన వైస్ సర్పంచు మల్లికార్జునతో పాటు మూడు కుటుంబాలు టీడీపీలోకి చేరాయి. అలాగే చెన్నెకొత్తపల్లి మండలం యర్రోనిపల్లి గ్రామం నుంచి ఇద్దరు, ఆత్మకూరు మండలం వడ్డుపల్లి నుంచి ఒక్కరు చేరారు. పరిటాల సిద్దార్థ సమక్షంలో కనగానపల్లి మండలం బాలేపాళ్యం గ్రామా నుంచి ఎనిమిది మంది, అనంతరం రూరల్ మండలం ధర్మభిక్షం కాలనీ నుంచి పది మంది పార్టీలోకి చేరారు.

కుటుంబ సభ్యుల ప్రచారం

ఈ ఐదేళ్ల వైసీపీ పాలనలో అభివృద్ధి జరి గిందా.. లేక టీడీపీ హయంలో అభివృద్ధి జరిగిందా... అనేది ప్రజలు ఆలోచించాలని పరిటాల కుటుంబ సభ్యులు పేర్కొన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా పరి టాల రవి చిన్న కోడలు తేజశ్వి పాపంపేటలోని గణేష్ నగర్, పరిటాల రవి సోదరి ఉష కక్కలపల్లి కాలనీ పంచాయతీ ఐజీ నగర్‌లో ప్రచారం చేశారు. టీడీపీ, బీజేపీ, జనసేన, నాయకులు వారితో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. మేనిఫెస్టోలోని పథకాలను వివరించారు.



పాపంపేట ప్రచారంలో పాల్గొన్న పరిటాల తేజశ్వి, పరిటాల రవి సోదరి ఉష

ముస్లింల ద్రోహి.. జగన్

ముస్లిం మైనార్టీల ఆత్మీయ సమావేశంలో షరీఫ్



సమావేశంలో మాట్లాడుతున్న షరీఫ్

అనంతపురం అర్బన్, మే 1 : ముస్లిం మైనార్టీల ద్రోహి జగన్ అని శాసన మండలి మాజీ చైర్మన్ షరీఫ్ మండిపడ్డారు. బుధవారం రాత్రి నగరంలోని ఓ కన్వెన్షన్ హాల్‌లో నిర్వహించిన ముస్లిం మైనార్టీల ఆత్మీయ సమావేశంలో ఆయన మాట్లాడారు. టీడీపీ హయాంలో ముస్లిం మైనార్టీలకు అన్ని విధాలుగా న్యాయం చేశామన్నారు. వైసీపీ అధికారంలోకి వచ్చాక.. టీడీపీ హయాంలో అమలు చేసిన పథకాలన్నీ రద్దు చేయడంతోపాటు కొత్తగా ఒక్క పథకం కూడా అమలు చేయకపోవడంతో ఆ వర్గాలు తీవ్రంగా నష్టపోయారన్నారు. అనేక మంది ముస్లింలపై దాడులు చేయించి సీఎం జగన్ పైశాచిక ఆనందాన్ని పొందారన్నారు. వైసీపీ అసత్య ప్రచారాలను నమ్మకుండా ఈ ఎన్నికల్లో ముస్లిం మైనార్టీలంతా ఏకమై కూటమి అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. దగ్గుబాటి ప్రసాద్ మాట్లాడుతూ... అధికారంలోకి రాగానే ముస్లిం మైనార్టీల ఇళ్ల స్థలాల కోసం 20 ఎకరాల స్థలాన్ని కేటాయిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టీడీపీ జిల్లా అధ్యక్షుడు వెంకటశివుడు యాదవ్, ఎంపీ అభ్యర్థి అంబికా లక్ష్మీనారాయణ, గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ గౌస్‌మొద్దీన్, మాజీ మున్సిపల్ చైర్మన్ నూర్ మహ్మద్, నాయకులు పాల్గొన్నారు.

కూటమి అభ్యర్థుల విజయం ఖాయం

అనంతపురం అర్బన్, మే 1 : సార్వత్రిక ఎన్నికల్లో ఉమ్మడి అనంత జిల్లాలోని కూటమి ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థుల విజయం ఖాయమని టీడీపీ జిల్లా అధ్యక్షుడు వెంకటశివుడు యాదవ్ పేర్కొన్నారు. స్థానిక రాంనగర్‌లోని టీడీపీ జిల్లా కార్యాలయాన్ని పునరుద్ధరించిన నేపథ్యంలో బుధవారం కార్యాలయంలో ఆయన ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం టీడీపీ జిల్లా అధ్యక్షుడిగా బాధ్యతలు తీసుకున్న ఆయనకు టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీధర్ చౌదరి, నాయకులు కూచి హరి , కుంచెపు వెంకటేష్, సిమెంట్ పోలన్న, పోతుల లక్ష్మీనరసింహులు శుభాకాంక్షలు తెలిపారు.

టీఎన్‌టీయూసీ ఆధ్వర్యంలో మేడే : స్థానిక శ్రీనగర్ కాలనీలోని అనంతపురం అర్బన్ టీడీపీ కార్యాలయం వద్ద టీఎన్‌టీయూసీ ఆధ్వర్యంలో మేడే వేడుకలను బుధవారం నిర్వహించారు. టీడీపీ జిల్లా అధ్యక్షుడు వెంకట శివుడు యాదవ్, అర్బన్ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి దగ్గుబాటి ప్రసాద్ భారీ కేక్‌ను కట్ చేశారు.

కొందరికే ఇంటివద్దకు పింఛన్

శింగనమల, మే 1: మండలంలోని కొన్ని గ్రామాల్లోనే మాత్రమే సచివాలయం సిబ్బంది ఇంటి వద్దకు పింఛన్లను పంపిణీ చేశారు. మిగిలిన గ్రామాల్లో దివ్యాంగులు, వృద్ధులను ఒక చోటికి రమ్మని అక్కడ పంపిణీ చేశారు. జూల్యాకాలువలో పంచాయతీ కార్యాలయం సమీపంలోని కట్ట వద్దకు అందరినీ రమ్మని.. ఇలా పంపిణీ చేశారు. కాగా, మండలంలో బుధవారం 2014 మందికి దివ్యాంగులు, వృద్ధులకు పింఛన్లు పంపిణీ చేశామని ఎంపీడీఓ బి.వెంకటరమణ తెలిపారు.



జూల్యాకాలువలో కట్ట వద్ద పింఛన్లు పంపిణీ చేస్తున్న సిబ్బంది

టీడీపీ నాయకుల మామిడితోటకు నిప్పు



కనగానపల్లిలో దగ్ధమైన మామిడిచెట్లు

ధర్మవరంరూరల్, మే 1: కనగానపల్లికి చెందిన టీడీపీ నాయకులు సాకే ధనుంజయ, సాకే నారాయణస్వామికు చెందిన మామిడి తోట కు మంగళవారం రాత్రి గుర్తుతెలియని వ్యక్తులు నిప్పుపెట్టారు. బాధిత రైతులు మాట్లాడుతూ... ఐదు ఎకరాల్లో సుమారు 250 మామిడిచెట్లు సాగుచేశామని, ఆ చెట్లతో పాటు స్ప్రింకర్లపైపులు, డ్రిప్పు పూర్తిగా దగ్ధం అయ్యాయని అన్నారు. దీంతో సుమారు రూ.3.50లక్షల నష్టం వా టిల్లినట్లు వాపోయారు. టీడీపీ రాష్ట్ర కార్యదర్శి నెట్టెం వెంకటేష్, కన్వీనర్ యాతం పోతలయ్య, సర్పంచ్ అంకేపరిమల రామకృష్ణ, ఎంపీటీసీ బిల్లే భాస్కర్, ముకుంద నాయుడు, బట్టాసురేష్‌చౌదరి తదితర నాయకులు ఆ పొలాన్ని పరిశీలించారు.

న్యామద్దలలో అరటితోట దగ్ధం

చెన్నేకొత్తపల్లి : మండలంలోని న్యామద్దలలో బుధవారం రైతు రవీంద్రరెడ్డికి చెందిన అరటితోట దగ్ధమైంది. రెండెకరాల్లో సాగు చేసిన అరటిపంట ప్రస్తుతం కోతదశలో ఉంది. ఎవరో గుర్తుతెలియని వ్యక్తులు ఎండుగడ్డికి పెట్టిన నిప్పు అరటితోటకు వ్యాపించడంతో పంట పూర్తిగా కాలిపోయిందని రైతు వాపోతున్నాడు. దాదాపు రూ.5 లక్షల వరకు నష్టం వాటిల్లిందన్నారు.

నీళ్ల ట్యాంకర్ బోల్తా .. యువకుడి దుర్మరణం



సోమశేఖర్ (ఫైల్)

గార్లదిన్నె, మే 1 : మండలంలోని కమలాపురం సమీపంలో నీళ్ల ట్యాంకర్ బోల్తా పడటంతో ముకుందాపురానికి చెందిన రైతు బోయ ఎండీ రాముడు కుమారుడు సోమశేఖర్ (24) మరణించాడు. రాముడు తనకున్న ఆరు ఎకరాల్లో చీనిచెట్లు సాగుచేసుకుని కుటుంబాన్ని పోషించుకునేవాడు. ఎండు తున్న చీనిచెట్లను కాపాడుకునేందుకు కుమారుడు సోమశేఖర్‌తో కలసి నీళ్ల ట్యాంకర్‌తో కమలాపురం నుంచి బుధవారం నీళ్లు తోలుతున్నారు. ఆ క్రమంలో కమలాపురం సమీపంలో ఆ ట్యాంకర్ బోల్తా పడింది. ఈ ప్రమాదంలో వారిద్దరూ గాయపడ్డారు. వారిని 108 వాహనం ద్వారా అనంతపురం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతూ సోమశేఖర్ మరణించాడు. కేసు దర్యాప్తులో ఉంది.

రోడ్డు ప్రమాదంలో బీటెక్ విద్యార్థి...

అనంతపురం క్రైం : స్థానిక నందమూరినగర్‌కు చెందిన బీటెక్ విద్యార్థి శ్రీనివాస్ (20) రోడ్డు ప్రమాదంలో మరణించాడు. అతను బుధవారం సాయంత్రం బైక్‌పై కళ్యాణదుర్గం రోడ్డులో వెళ్తుండగా... ముందు వెళ్తున్న టిప్పర్ సడన్‌గా స్లో కావడంతో.. బలంగా ఢీకొని అక్కడికక్కడే మరణించాడు. అనంతపురం రూరల్ పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

నలుగురికి గాయాలు...

చెన్నేకొత్తపల్లి : మండలంలోని ప్యాదిండి సమీపంలో బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో నలుగురు తీవ్రంగా గాయపడ్డారు. ధర్మవరం పట్టణం గిర్రాజు కాలనీకి చెందిన షఫ్రిక్, పూర్ణేష్, చేతన్‌కుమార్, అరవింద్ కారులో ఎన్ఎస్ గేటుకు బయలుదేరారు. అయితే ప్యాదిండి సమీపంలోని మలుపు వద్ద కారు అదుపుతప్పి చెట్టును ఢీ కొంది. ఈ ప్రమాదంలో ఆ నలుగురు గాయపడ్డారు. స్థానికులు వారిని 108వాహనంలో ధర్మవరం ప్రభుత్వాస్పత్రికి తరలించారు. అందులో ముగ్గురిని మెరుగైన చికిత్స కోసం అనంతపురం ప్రభుత్వాస్పత్రికి తరలించారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

కారు డ్రైవింగ్, బైకు రిపేరీలో ఉచిత శిక్షణ

అనంతపురం క్లాక్‌టవర్, మే 1: నిరుద్యోగ యువకులకు కారు డ్రైవింగ్, బైక్ మెకానిజంలో ఈనెల 20 నుంచి 30 రోజుల పాటు ఉచిత శిక్షణ ఇస్తున్నట్లు రూడ్‌సెట్ సంస్థ డైరెక్టర్ విజయలక్ష్మి తెలిపారు. ఉమ్మడి జిల్లాలో గ్రామీణ ప్రాంతాలకు చెందిన నిరుద్యోగ యువకులు ఆధార్‌కార్డు, రేషన్‌కార్డు, కనీసం 8వ తరగతి చదివి ఉండాలన్నారు. ఎంపికైన అభ్యర్థులకు శిక్షణా కాలంలో ఉచిత భోజనం, వసతి కల్పిస్తామన్నారు. వివరాలకు 83099 15577, 96188 76060ను సంప్రదించాలని కోరారు.

కూటమి పథకాలతో వైసీపీలో వణుకు

కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి బండారు శ్రావణిశ్రీ

బుక్కరాయసముద్రం, మే 1: టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి విడుదల చేసిన ఎన్నికల మేనిఫెస్టోతో వైసీపీలో వణుకు మొదలైందని ఆ కూటమి శింగనమల నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి బండారు శ్రావణిశ్రీ అన్నారు. బుధవారం శింగనమల మండలంలో జూలాకాలువ, పెద్దజ లాలపురం, చీలేపల్లి, ఇరువెందుల, కల్లుమడి, ఏకులనాగేపల్లి, తరిమెల గ్రామాల్లో ఆమె ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఆమెతో పాటు ఎంపీ అభ్యర్థి అంబికా లక్ష్మీనారాయణ, ద్విసభ్యకమిటీ సభ్యుడు ఆలం నరసానాయుడు, ముంటిమడుగు కేశవరెడ్డి, రాష్ట్ర తెలుగు యువత అధికార ప్రతినిధి దండు శ్రీనివాసులు పాల్గొన్నారు. కూటిమి రూపొందించిన పథకాలపై అన్ని వర్గాల ప్రజలూ హర్షం వ్యక్తం చేస్తున్నారు. కార్యక్రమంలో టీడీపీ మండల కన్వీనర్ గుత్తా ఆదినారాయణ, రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి గంజే నాగరాజు, టీడీపీ నేతలు డేగల కృష్ణమూర్తి, మారుతి నాయుడు, మాజీ జెడ్పీటీసీ షాలిని, మాజీ ఎంపీపీ అమృత, ఈశ్వర్‌రెడ్డి, అమృత పాల్గొన్నారు.

బీకేఎస్‌లో ప్రచారం : బుక్కరాయసముద్రం గ్రామ పంచాయతీలోని కొట్టాలపల్లిలో రాష్ట్ర టీడీపీ కార్యనిర్వాహక కార్యదర్శి రామలింగారెడ్డి, జిల్లా టీడీపీ అధికార ప్రతినిధి పర్వతనేని శ్రీధర్‌బాబు , పొడరాళ్ల రవీంద్రా, కన్వీనర్ అశోక్, కేశన్న, ఎస్‌నారాయణస్వామి, లక్ష్మినారాయణ, ఓబులపతి ఇంటింటి ప్రచారం నిర్వహించారు.

నేడు పలు గ్రామాల్లో ప్రచారం : శింగనమల నియోజకవర్గం యల్లనూరు మండలంలో తిమ్మంపల్లి, కొడవండ్లపల్లి, అరవేడు, బుక్కాపురం, కూచివారిపల్లి, వాసాపురం, అచ్యుతాపురం, చిలంకూర్, కొడమూర్తి గ్రామాల్లో బండారు శ్రావణిశ్రీ ప్రచారం నిర్వహిస్తారు.

టీడీపీకి విద్యార్థి విరాళం

శింగనమల : మండలంలోని జూల్యాకాలువలో బుధవారం బండారు శ్రావణిశ్రీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆ గ్రామానికి చెందిన ఎంసీఏ విద్యార్థి ఉమామహేశ్వరి తన ప్యాకెట్ మనీ రూ.10 వేలను పార్టీ ఫండు కింద బండారు శ్రావణిశ్రీకి అందజేశారు. టీడీపీ అధికారం వచ్చి చంద్రన్న సీఎం అయితేనే విద్యారంగం అభివృద్ధి సాధ్యమని ఆమె అన్నారు. చంద్రబాబు విద్యార్థులకు విదేశీ విద్యతోపాటు యువతకు నిరుద్యోగ భృతి అందజేశాడని, ఈ ఎన్నికల్లో యువత అంత టీడీపీ వైపు మొగ్గు చూపడం తథ్యమని అన్నారు.

నార్పలలో ప్రచారం

నార్పల : టీడీపీ జిల్లా నాయకుడు ఆలం వెంకటనరసానాయుడు నార్పలలో సత్యసాయి కాలనీలో ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో ఆలం నాగార్జున నాయుడు, ఉషోదయ సుధాకర్, మాజీ కో-ఆప్షన్ పీరా, ఆలం నాగార్జున, ప్రతాప్‌చౌదరి, పీఎల్ లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.



రూ.10వేలు విరాళాన్ని బండారు శ్రావణిశ్రీకి అందజేస్తున్న ఉమామహేశ్వరి

బాబు, పవన్ చిత్రపటాలకు క్షీరాభిషేకం

బుక్కరాయసముద్రం, మే 1: మహిళలు, అన్ని వర్గాల భవిష్యత్తుకు భరోసా ఇచ్చేలా మహాశక్తి వంతమైన మేనిఫెస్టోను కూటమి నాయకులు ప్రకటించారని పలువురు హర్షం వ్యక్తం చేశారు. అందులో భాగంగా బుధవారం స్థానిక ఆర్టీసీ బస్టాండ్ వద్ద టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి రామలింగారెడ్డి, జిల్లా టీడీపీ అధికార ప్రతినిధి పర్వతనేని శ్రీధర్‌బాబు, ఇతర నేతలు నారా చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ చిత్ర పటాలకు క్షీరాభిషేకం చేశారు. కూటమి రూపొందించిన మేనిఫెస్టో అన్ని వర్గాల ప్రజలను న్యాయం చేసే విధంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పొడరాళ్ల రవీంద్రా, ఎస్‌కే వెంకటేశులు, కన్వీనర్ అశోక్, కేశన్న, ఎస్‌నారాయణస్వామి పాల్గొన్నారు.

రామగిరి : రామగిరిలో బీసీ, ఎస్టీ, ఎస్సీల ఆధ్వర్యంలో చంద్రబాబు చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహించారు. మేనిపేస్టోలో 50 ఏళ్ల పింఛన్ ప్రకటించడంపై హర్షం వ్యక్తం చేశారు.

బి యాలేరులో యల్లమ్మ తల్లికి ప్రత్యేక పూజలు

ఆత్మకూరు, మే1 : మండలంలోని బి యాలేరులో కురుబ కులస్థులు అవిలి గొండగంగ్యాల గోత్రం గుడికాపులు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు బుధవారం నిర్వహించారు. యల్లమ్మకు సాగు పోయిడం కార్యక్రమాన్ని భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్య క్రమానికి మండల టీడీపీ ఇన్‌చార్జి బాలాజి సతీసమే తంగా హాజరయ్యారు. కుడికట్లు వారు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఎక్సైజ్ అధికారుల విస్తృత తనిఖీ

అనంతపురం అర్బన్ : ఎన్నికల కోడ్ అమలైనప్పటి నుంచి జిల్లా వ్యాప్తంగా ఎక్సైజ్ అధికారులు విస్తృతం తనిఖీలు చేపట్టినట్లు ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ మధుసూదన్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఇప్పటిదాకా 25 కేసులు నమోదు చేసి, 25 మంది ముద్దాయిలను అరెస్టు చేశామన్నారు. రూ.లక్ష విలువైన 136 లీటర్ల మద్యాన్ని సీజ్ చేశామన్నారు. అలాగే ప్రభుత్వ మద్యం దుకాణాలు, బార్ అండ్ రెస్టారెంట్లల్లో తనిఖీలు నిర్వహించి నిబంధనల అతిక్రమణలపై చర్యలు తీసుకున్నా మన్నారు. ఇప్పటి దాకా ఆరు కేసులు నమోదు చేసి, ఇద్దరు సూపర్ వైజర్లు, ఇద్దరు సేల్స్‌మెన్లు, ఒక వాచ్‌మన్‌ను ఉద్యోగం నుంచి తొలగించామన్నారు. అక్రమంగా మద్యం ఎక్కడ విక్రయించినా ఎక్సైజ్ అధికారులకు తెలియజేస్తే, తగు చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

అక్రమ అరెస్టుపై టీడీపీ నిరసన

అనంతపురం అర్బన్, మే 1: టీడీపీ రాష్ట్ర కార్యదర్శి జయరాంనాయుడుని అక్రమ అరెస్టు చేయడంపై స్థానిక త్రీటౌన్ పోలీసు స్టేషన్ ఎదుట పార్టీ శ్రేణులు నిరసన చేపట్టాయి. అనంత అర్బన్ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి దగ్గుబాటి వెంకటేశ్వరప్రసాద్, టీడీపీ జిల్లా అధ్యక్షుడు వెంకటశివుడు యాదవ్, జయరాంనాయుడు సతీమణి హరిత ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పార్టీ నాయకులు, కార్యకర్తలు ఇందులో పాల్గొని నిరసన వ్యక్తం చేశారు.

ఎన్నికల విధుల నుంచి తప్పించాలి



వైసీపీ నాయకులకు కొమ్ముకాస్తూ టీడీపీ నాయకులు, కార్యకర్తలను వేధిస్తున్న పోలీసు అధికారులను ఎన్నికల విధుల నుంచి తక్షణమే తొలగించాలి. వైసీపీ నాయకుడిపై దాడికి జయరాంనాయుడుకు ఎలాంటి సంబంధం లేకపోయినా ఎమ్మెల్యేకు తొత్తుగా వ్యవహరించి అక్రమంగా అరెస్టు చేశారన్నారు. డీఎస్పీ వీరరాఘవరెడ్డితోపాటు సీఐ ప్రతాప్‌రెడ్డిలను ఎన్నికల విధుల నుంచి పక్కన పెట్టకపోతే ఎన్నికలు సజావుగా కొనసాగే పరిస్థితులు లేవు.

- టీడీపీ జిల్లా అధ్యక్షుడు వెంకటశివుడు యాదవ్


వైసీపీకి కొమ్ముకాస్తున్న డీఎస్పీ, సీఐలు



ఓటమి భయంతోనే జయరాంనాయుడును అక్రమంగా అరెస్టు చేయించారు. వారం రోజులుగా డీఎస్పీ వీరరాఘవరెడ్డి, సీఐ ప్రతాప్‌రెడ్డి టీడీపీ నాయకులు, కార్యకర్తలను పిలిపించి ఊరు వదిలిపెట్టి వెళ్లాలని, ఎన్నికలు జరిపేందుకు వీల్లేదని బెదిరిస్తున్నారు. పంచాయతీ , మున్సిపల్ ఎన్నికల్లో చేసినట్టుగా సార్వత్రిక ఎన్నికల్లో వైసీపీకి వన్‌సైడ్ చేసేందుకు కుట్రలు పనున్నుతున్నారు. ఎమ్మెల్యే అనంతకు డీఎస్పీ, సీఐలు కొమ్ముకాస్తున్నారన్నారు.

- కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి దగ్గుబాటి ప్రసాద్

మితిమీరిన వైసీపీ అరాచకాలు



వైసీపీ నాయకుల అరాచకాలు మరింత మితిమిరాయి. ఈ ఎన్నికల్లో గెలవలేమన్న భయంతో వైసీపీ నాయకులు బరితెగించి వ్యవహరిస్తున్నారు. టీడీపీ నాయకుడు జయరాంనాయుడును అక్రమంగా అరెస్టు చేయడం దుర్మార్గం. వైసీపీకి తొత్తుగా వ్యవహరిస్తున్న డీఎస్పీ, సీఐలపై ఎన్నికల అధికారులు చర్యలు తీసుకోవాలి.

- ఎంపీ అభ్యర్థి అంబికా లక్ష్మీనారాయణ

వైసీపీని వీడినందుకే కక్షసాధింపు



వైసీపీని వీడినందుకే నా భర్త జయరాంనాయుడుపై ఎమ్మెల్యే కక్షసాధింపు చర్యలకు పాల్పడుతున్నారు. వ్యక్తిగత కారణాలతో జరిగిన గొడవకు నా భర్తకు ఎలాంటి సంబంధమూ లేదు. నా భర్తపై అక్రమ కేసు బనాయించి అర్ధరాత్రి అరెస్టు చేయడం పద్ధతి కాదన్నారు. ఎమ్మెల్యే అనంత ఓటమి భయంతోనే ప్రజా ధరణ పొందిన నా భర్తపై దద్దమ్మలాగా అక్రమ కేసు బనాయించారు. అనంత రౌడీ రాజకీయం చేస్తున్నారు. ఇంత మోసగాడిని ఎన్నడూ చూడలేదు.

- జయరాంనాయుడు సతీమణి హరిత

ఆర్టీసీ డిపోలో న్యాయ విజ్ఞాన సదస్సు

అనంతపురం కల్చరల్, మే 1 : జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో అనంతపురం ఆర్టీసీ డిపోలో ఆ సంస్థ కార్యదర్శి శివప్రసాద్ అధ్యక్షతన న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. సదస్సుకు శాస్వత లోక్ అదాలత్ చైర్మన్ శ్రీనివాసరావు ముఖ్యఅతిథిగా హాజరై కార్మికులకు అందుబాటులోని చట్టాలు, వాటి వినియోగంపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో అనంతపురం డీఎం నాగభూపాల్, లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ చీఫ్ ఇటిక నల్లప్ప పాల్గొన్నారు.

ఘనంగా కార్మికుల దినోత్సవం

అనంతపురం కల్చరల్ : కార్మికుల పండుగ మేడేను బుధవారం జిలా వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. సీపీఎం, సీఐటీయూ, ఏపీ రైతుసంఘం, వ్యవసాయ కార్మిక సంఘం, మహిళా సంఘాలు, కాంట్రాక్టు ఔట్‌సోర్సింగ్, ఉద్యోగ సంఘాల ఆధ్వర్యంలో మేడే సందర్భంగా సీపీఎం, సీఐటీయూ జెండాలను ఎగురవేశారు. సీపీఎం ఆధ్వర్యంలో 26 కేంద్రాల్లో మేడేను నిర్వహించారు. సీఐ టీయూ అనుబంధ హమాలీ యూనియన్ ఆధ్వర్యంలో పాతూరులోని తాడిపత్రి బస్టాండు వద్ద హమాలీలకు 185 కేజీల బరువు గల ఇసుక మూట పందెం నిర్వ హించారు. 20 మంది హమాలీలు పోటీ పడ్డారు. పోటీల్లో మొదటి విజేత చిరం జీవికి రూ.5వేలు, రెండో విజేత రమేష్‌కు రూ.4వేలు, మూడో విజేత నారాయణ స్వామికి రూ.3వేలను సీఐటీయూ నగర కార్యదర్శి వెంకటనారాయణ అందజేశారు.

అభ్యర్థులు ఎన్నికల ఖర్చులను ఆడిట్ చేయించుకోవాలి

అనంతపురం టౌన్, మే 1 : ఎన్నికల నియమావళి ప్రకారం పోటీలో ఉన్న అభ్యర్థులు ఎన్నికల ఖర్చులను ఎప్పటికప్పుడు ఆడిట్ చేయించుకోవాలని అనంతపురం పార్లమెంట్ ఎన్నికల వ్యయ పరిశీలకులు విలాస్ వి షిండే తెలిపారు. బుధవారం కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్‌హాల్‌లో అనంతపురం పార్లమెంట్ నియోజకవర్గానికి సంబంధించి అభ్యర్థుల ఖర్చు వివరాలను తనిఖీ చేసే కార్యక్రమంపై సమీక్ష నిర్వహించారు. విలాస్ వి షిండే మాట్లాడుతూ... పార్లమెంట్ నియోజకవర్గానికి సంబంధించి అభ్యర్థులు రూ.95 లక్షలకు మించి ఖర్చు చేయరాదన్నారు. జిల్లా కలెక్టర్, ఎన్నికల అధికారి వినోద్‌కుమార్ మాట్లాడుతూ.. అభ్యర్థులు, రాజకీయ పార్టీల ఏజెంట్లు ఎన్నికల ఖర్చు వివరాలను పరిశీలించుకోవాలని, తమ సందేహాలను నివృత్తి చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జేసీ కేతన్‌గార్గ్, అసిస్టెంట్ కలెక్టర్ వినూత్న, వ్యయ నోడల్ అధికారి అరుణకుమార్, అభ్యర్థులు, రాజకీయపార్టీల ఏజెంట్లు పాల్గొన్నారు.

కళ్యాణదుర్గం అభివృద్ధే లక్ష్యం: అమిలినేని

● టీడీపీతోనే అన్ని వర్గాల సంక్షేమం
● హిందూపురం ఎంపీ అభ్యర్థి బీకే పార్థసారథి


బీటీపీ ప్రాజెక్టును చూపుతున్న అమిలినేని

బ్రహ్మసముద్రం, మే 1: కళ్యాణదుర్గం అభివృద్ధే నా లక్ష్యం అని కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి అమిలినేని సురేంద్రబాబు అన్నారు. బ్రహ్మసముద్రం మండలం ఎరడికెర, పోలేపల్లి గ్రామాలలో కళ్యాణదుర్గం ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి అమిలినేని సురేంద్రబాబు, హిందూపురం ఎంపీ అభ్యర్థి బీకే పార్థసారథి బుధవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సురేంద్రబాబు, పార్థసారథిలకు నాయకులు, మహిళలు, గ్రామస్థులు పూలవర్షం కురిపించి గజమాలతో ఘనంగా స్వాగతం పలికారు. అమిలినేని మాట్లాడుతూ జిల్లాలోనే అత్యంత వెనుకబడిన కళ్యాణదుర్గం ప్రాంతాన్ని అభివృద్ధి చేయాలనే ఆకాంక్షతోనే ఇక్కడ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్నానన్నారు. నియోజకవర్గానికి జీవనాడి అయిన బీటీపీ, 114 చెరువులకు సాగునీరు, తాగునీరు ఇచ్చి ఛిద్రమైన రోడ్లు బాగు చేయడం, సీసీ రోడ్ల నిర్మాణం, మున్సిపల్ పరిధిలో డ్రైనేజీలు, మున్సిపల్ కాంప్లెక్స్‌లు నిర్మించి ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్ది ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతానన్నారు. ఇవన్నీ జరగాలంటే చంద్రబాబునాయుడును ముఖ్యమంత్రిని చేసుకోవాలని, 13న ప్రతి ఒక్కరు సైకిల్ గుర్తుకు ఓటు ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. కార్మికులు సుఖసంతోషాలతో వుండాలని, వారిని జగన్ ప్రభుత్వంలో బిచ్చగాళ్లుగా తయారుచేశారన్నారు. కార్మికులు పనులు లేక వలసలు వెళుతున్నారన్నారు. కార్మికుల దినోత్సవాన్ని ప్రభుత్వం నిర్వహించేవారు కానీ సైకో జగన్ దాన్ని నిర్వీర్యం చేశారని విమర్శించారు. మనం అధికారంలోకి వచ్చిన తరువాత కార్మికుల దినోత్సవాన్ని ఘనంగా జరుపుకుందామన్నారు. నియోజకవర్గానికి జీవనాడి అయిన బీటీపీ కాలువ తవ్వి పూర్తి చేసి రెండేళ్లలో సాగునీరు తీసుకువస్తామన్నారు. బీటీపీ నీళ్లు వచ్చేది మొదటగా మీ గ్రామానికే అని తప్పకుండా నీళ్లిస్తామన్నారు. బీకే పార్థసారథి మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు ప్రకటించిన మేనిఫెస్టోలో మహిళలకు అధిక ప్రాధాన్యత ఇచ్చారని, రైతులకు కూడా ప్రతి యేటా పెట్టుబడి కోసం రూ.20 వేలు ఇస్తారన్నారు. అందుకు ప్రతి ఒక్కరు టీడీపీ ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు సురేంద్రబాబు, అంబికా లక్ష్మీనారాయణలను ఓటు వేసి గెలిపించాలన్నారు. నీరు వస్తే బోర్లు రీచార్జ్ అవుతాయి కావున మా ముందున్న లక్ష్యం సాగు, తాగునీరు ఇవ్వడమే కాకుండా గ్రామాల్లో ఉన్న సమస్యలు తీరుస్తామన్నారు. టీడీపీ నాయకులు, జనసేన, బీజేపీ పార్టీల నాయకులు, కార్యకర్తలు, మహిళలు, అభిమానులు పెద్దసంఖ్యలో గ్రామస్థులు పాల్గొన్నారు.

గ్రామంలో మౌలిక వసతులు కల్పిస్తాం

కుందుర్పి: నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో మౌలిక సదుపాయాలు కల్పిస్తామని అమిలినేని కుటుంబ సభ్యులు హామీ ఇచ్చారు. కుందుర్పి మండలంలోని యర్రగుంట, అల్లాపురం, బసాపురం, బేళ్లచింత, బీ కొత్తూరు, మాయదార్లపల్లి గ్రామాల్లో సురేంద్రబాబు సోదరుడు యర్రిస్వామి, సోదరి రాధామాధవి, కుటుంబ సభ్యులు ఇంటింటికి తిరుగుతూ చంద్రబాబునాయుడు ప్రకటించిన సూపర్‌సిక్స్ పథకాలను ప్రజలకు వివరిస్తూ ముందుకుసాగారు. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో కనీసం గ్రామాలకు రోడ్లు, సీసీ రోడ్లు కూడా వేయలేదని విమర్శించారు. 13వ తేదీన ప్రతి ఒక్కరూ తెలుగుదేశం పార్టీ సైకిల్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.


ఎరడికెరలో రోడ్‌షోకు తరలివచ్చిన అశేష జనవాహిని


ప్రజలకు నమస్కరిస్తున్న అమిలినేని, చిత్రంలో బీకే పార్థసారథి


మోదీ, చంద్రబాబు, పవన్‌కల్యాణ్ చిత్రపటానికి పాలభిషేకం చేస్తున్న కాలవ


టీడీపీలోకి చేరిన కణేకల్లు వైసీపీ నాయకులతో కాలవ

రైతుకు ఏటా రూ.20 వేలు ఆర్థిక సాయం

● కూటమి అభ్యర్థి కాలవ శ్రీనివాసులు

రాయదుర్గంరూరల్, మే 1: తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే ప్రతి రైతుకు ఏటా రూ.20 వేలు ఆర్థిక సాయం అందిస్తామని కూటమి అభ్యర్థి కాలవ శ్రీనివాసులు తెలిపారు. బుధవారం మండలంలోని కెంచానపల్లి, జుంజురంపల్లి, బీఎన్‌హళ్లి, బొమ్మక్కపల్లి, మల్లాపురం గ్రామాలలో ఎన్నికల ప్రచారంలో భాగంగా రోడ్‌షో నిర్వహించారు. పెద్ద ఎత్తున జనం తరలివచ్చి కాలవకు స్వాగతం పలికారు. ఆయన మల్లాపురం గ్రామంలో ఇటీవల కూటమి విడుదల చేసిన మేనిఫెస్టోలో సంక్షేమానికి, అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వడంతో మోదీ, చంద్రబాబు, పవన్‌కళ్యాణ్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ప్రభుత్వం ఏర్పడిన వెంటనే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, మూడు గ్యాస్ సిలిండర్లను అందిస్తామన్నారు.

65 వైసీపీ కుటుంబాలు టీడీపీలోకి చేరిక

మల్లాపురం, బొమ్మక్కపల్లి గ్రామాలకు చెందిన 65 వైసీపీ కుటుంబాలు టీడీపీలో చేరాయి. బుధవారం మల్లాపురం గ్రామంలో మాజీ సర్పంచ్ చిదానంద, వార్డు మెంబర్ ఎర్రిస్వామి, ఆనందరెడ్డి, జనార్ధనరెడ్డి, తిప్పారెడ్డితో పాటు 40 కుటుంబాలు టీడీపీలో చేరాయి. బొమ్మక్కపల్లి గ్రామానికి చెందిన చంద్రశేఖర్‌రెడ్డి, ప్రకాష్, పాలయ్య, వార్డు మెంబరు చంద్రశేఖర్‌రెడ్డితో పాటు మరో 25 కుటుంబాలు టీడీపీలో చేరాయి. వీరికి పార్టీ కండువా వేసి కాలవ శ్రీనివాసులు సాదరంగా ఆహ్వానించారు.

టీడీపీలో 39 కుటుంబాలు చేరిక

రాయదుర్గం: నేసేపేటకు చెందిన 39 మంది వైసీపీ నాయకులు, కార్యకర్తలు టీడీపీలోకి చేరారు. నేసేపేటకు చెందిన చాకలి ప్రసాద్ ఆధ్వర్యంలో రాజు, జమీల్, ధనుంజయ, ముస్తాక్, మన్సూరు, అనిల్, ఎంగన్న, భరత్, జిలాన్‌లతో పాటు పలువురు యువకులతో పాటు అనేక మంది టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు.

చంద్రబాబును గెలిపించండి రాష్ట్రాన్ని కాపాడండి

బొమ్మనహాళ్: సైకిల్ గుర్తుకు ఓటు వేసి చంద్రబాబును గెలిపించండి రాష్ట్రాన్ని కాపాడుకోండి అని తెలుగుదేశం పార్టీ నాయకులు పేర్కొన్నారు. బుధవారం మండలంలోని బండూరు, దేవగిరి గ్రామాలలో టీడీపీ నాయకులు కేశవరెడ్డి, బలరాంరెడ్డి, కొత్తపల్లి మల్లికార్జున, కుమ్మరి మల్లికార్జున, అప్పారావు, ముల్లంగి నారాయణస్వామి, మహేంద్ర, పయ్యావుల అనిల్ ఇంటింటి ప్రచారం నిర్వహించారు.

కుటుంబసభ్యుల ప్రచారం


కలుగోడులో ప్రచారం చేస్తున్న కాలవ భరత్

టీడీపీ అభ్యర్థి కాలవ శ్రీనివాసులు తనయుడు కాలవ భరత్ గుమ్మఘట్ట మండలం కలుగోడు గ్రామంలో ఇంటింటికి తిరిగి సైకిల్ గుర్తుకు ఓటు వేసి తన తండ్రిని గెలిపించాలని కోరారు. అదే విధంగా కాలవ శ్రీనివాసులు కూతురు కాలవ గౌతమి కణేకల్లు మండలంలో యర్రగుంట్ల గ్రామంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇంటింటికి తిరిగి ప్రచారం నిర్వహించారు.

తెలుగువారు తరలివచ్చి టీడీపీని గెలిపించండి

బళ్లారి (ఆంధ్రజ్యోతి): ఏపీ భవిష్యత్ కోసం తెలుగువారు ఏ రాష్ట్రం, ఏ దేశంలో ఉన్నా, తరలివచ్చి టీడీపీని గెలిపించాలని రాయదుర్గం కూటమి అభ్యర్థి కాలవ శ్రీనివాసులు విజ్ఞప్తి చేశారు. గురువారం రాత్రి బళ్లారిలో ఉన్న తెలుగు వారితో ఆయన ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేశారు. బళ్లారి జిల్లా కమ్మ సంఘం అధ్యక్షుడు ముండ్లూరు అనూప్ కుమార్ కాలవను సన్మానించారు. కాలవ మాట్లాడుతూ ఏపీ ప్రశాంతంగా ఉండాలన్నా, అభివృద్ధి జరగాలన్నా చంద్రబాబు ముఖ్యమంత్రి కావాలని అన్నారు. అందుకు కర్ణాటక, ఇతర రాష్ట్రాల్లో తెలుగు వారందరూ వచ్చి ఓటు వేయాలన్నారు. కమ్మ సంఘం అధ్యక్షులు అనూప్ కుమార్, రాయదుర్గం మార్కెట్ యార్డ్ మాజీ చైర్మెన్ చంద్రహాస్, కొత్తపల్లి తిమ్మరాజులు, హనుమంతరెడ్డి, బొమ్మనహాల్ మోహన్ దాస్ పాల్గొన్నారు.

వైసీపీ అభ్యర్థులను చిత్తుగా ఓడించండి

● టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి గుమ్మనూరు జయరాం


18వ వార్డులో ప్రచారం నిర్వహిస్తున్న గుమ్మనూరు జయరాం

గుంతకల్లు, మే 1: దౌర్జన్యాలకు మారుపేరుగా నిలిచిన వైసీపీ ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులను తిరస్కరించి, ఎన్నికల్లో చిత్తుగా ఓడించాలని టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి గుమ్మనూరు జయరాం పిలుపునిచ్చారు. పట్టణంలోని 18, 19, 20 వార్డు ఇన్‌చార్జిలు తలారి సరోజమ్మ, అంజలీ దేవి, పవన్ కుమార్ గౌడు ఆధ్వర్యంలో బుధవారం ఉదయం జయరాం ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి కరపత్రాలను అందజేసి ఎన్నికల ప్రచారం చేశారు. చంద్రబాబు ప్రవేశపెట్టిన మేనిఫెస్టోతో అన్ని వర్గాలవారికి మేలు జరుగుతుందన్నారు. చంద్రబాబు ఆధ్వర్యంలో రాష్ట్ర అభివృద్ధి సాధిస్తుందని పేర్కొన్నారు. తనకు, ఎంపీ అభ్యర్థి అంబికాకు ఓటువేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. కార్యక్రమంలో సీనియర్ నాయకుడు ఆర్ శ్రీనాథ్‌గౌడు, పట్టణాధ్యక్షుడు బండారు ఆనంద్, టీడీపీ లీగల్ సెల్ రాష్ట్ర కార్యదర్శి బీఎస్ కృష్ణారెడ్డి, నాయకులు తలారి మస్తానప్ప, అనిల్ కుమార్ గౌడు, హేమాద్రి, లక్ష్మీదేవి, టీ శివ, జనసేన, బీజేపీ నాయకులు, ఎన్నీకే, పవన్ అభిమానులు పాల్గొన్నారు. జయరాం సోదరుడు గుమ్మనూరు శ్రీనివాసులు మండలంలోని ఎన్ తిమ్మాపురం గ్రామంలో ప్రచారం చేశారు. కార్యక్రమంలో గుమ్మనూరు వెంకటేశులు, కేసీ రామాంజనేయియులు, తదితరులు పాల్గొన్నారు. ముష్టూరు తిమ్మప్ప ఆధ్వర్యంలో ఎంపీ అంబికా తరఫున రైల్వే ఎంప్లాయిస్ సంఘ్ కార్యాలయంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. రెండు ఓట్లు టీడీపీకి వెయ్యాలని ఉద్యోగ సంఘ నాయకులను అభ్యర్థించారు.

ముస్లిం మైనార్టీల సమ్మేళనాన్ని జయప్రదం చేయండి

పట్టణంలో గురువారం నిర్వహించనున్న ముస్లిం మైనార్టీల ఆత్మీయ సమ్మేళనానికి నియోజకవర్గంలోని ముస్లిములందరూ హాజరై జయప్రదం చేయాలని గుమ్మనూరు జయరాం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. తిలక్‌నగర్‌లోని మహేంద్ర కళ్యాణ మండపంలో గురువారం ఉదయం 11 గంటలకు సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు. శాసన మండలి మాజీ చైర్మన్ షరీఫ్ మహమ్మద్ అహ్మద్, రాష్ట్ర మైనార్టీ సెల్ అధ్యక్షుడు మౌలానా ముస్తాక్ అహ్మద్ హాజరౌతున్నారన్నారు.

గుత్తి: పట్టణంలోని 23వ వార్డులో టీడీపీ నాయకుడు గుమ్మనూరు నారాయణ ఎమ్మెల్యే అభ్యర్థి జయరాం తరపున ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి కరపత్రాలను పంచి ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు జయరాం, అంబికా లక్ష్మీనారాయణకు ఓటువేసి గెలిపించాలని ఓటర్లను కోరారు. టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పామిడి: మండలంలోని పీ కొత్తపల్లి గ్రామంలో గుమ్మనూరు జయరాం కుమారుడు ఈశ్వర్ ప్రచారం నిర్వహించారు. తన తండ్రి జయరాంకు, ఎంపీ అభ్యర్థి అంబికాకు ఓట్లు వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని గ్రామీణ ఓటర్లను కోరారు.


తిమ్మాపురంలో ప్రచారం చేస్తున్న గుమ్మనూరు శ్రీనివాసులు


పి.కొత్తపల్లిలో ఓటర్లకు నమస్కరిస్తున్న గుమ్మనూరు ఈశ్వర్


పయ్యావుల కేశవ్‌కు గజమాలతో స్వాగతం పలుకుతున్న పార్టీ శ్రేణులు


ప్రచారంలో ప్రజలకు అభివాదం చేస్తున్న కేశవ్

దొంగ రిజిస్ట్రేషన్లపై ఉన్న శ్రద్ధ అభివృద్ధిపై ఏదీ?

● అభివృద్ధి చేయలేని అసమర్థుడు విశ్వ
● కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి పయ్యావుల కేశవ్

కూడేరు, మే 1: భూములను నకిలీ ఆధార్ కార్డులతో దొంగ రిజిస్ట్రేషన్లు చేయడంలో విశ్వేశ్వరరెడ్డికి ఉన్న శ్రద్ధ, అభివృద్ధిపై లేదని ఉరవకొండ ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్ విమర్శించారు. కూడేరు మండలం జయపురం, చోళసముద్రం, కూడేరు, కమ్మూరు, అరవకూరు గ్రామాల్లో బుధవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయనకు గ్రామాల్లో ప్రజలు గజమాలలతో, మహిళలు హారతులతో బ్రహ్మరథం పట్టారు. కేశవ్ మాట్లాడుతూ వైసీపీ ఈ ఐదేళ్ల కాలంలో గ్రామాల వైపు కన్నెత్తి చూడలేదన్నారు. ఉరవకొండ నియోజక వర్గంలో టీడీపీ హయాంలో జరిగిన పనులే తప్ప, విశ్వేశ్వరరెడ్డి ఏ అభివృద్ధి చేసిందిలేదన్నారు. ఖాళీ భూముల సర్వేనంబర్లతో దొంగ రిజిస్ట్రేషన్లు చేసుకొని, భూములను కాజేస్తున్నారని, ఈ తంతు కూడేరు మండలంలోనే జరిగిందన్నారు. టీడీపీ పాలనలో చోళసముద్రం, ఇప్పేరు, తదితర చెరువులకు నీరు అందిస్తే, వైసీపీ పాలనలో చెరువులకు నీరు ఇవ్వలేని అసమర్థుడు విశ్వేశ్వరరెడ్డేనని మండిపడ్డారు. కూడేరులో ఓబులయ్య కుంటకు నీరు తీసుకురావడానికి టీడీపీ హయాంలో సర్వేలు చేశామని, పార్టీ అధికారంలోకి రాగానే నీరు తీసుకువస్తామని ఆయన స్పష్టం చేశారు. వైసీపీ పాలనలో అరాచకం పెరిగిపోయిందని, అభివృద్ధి ఏమాత్రం చేయలేదని, అలాంటి పాలనకు చరమగీతం పాడే సమయం ఆసన్నమైయిందన్నారు. టీడీపీ అధికారంలోకి రాగానే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితం, విద్యార్థులకు, మహిళలకు, రైతుల సంక్షేమమే కూటమి ధ్యేయమన్నారు. రాష్ట్రంలో, దేశంలో ఎన్డీఏ కూటమి అధికారంలోకి వస్తోందని, వైసీపీకి ఓటమి తప్పదన్నారు. వైసీపీ పాలనలో సంక్షేమ పథకాలను రద్దు చేసిందని, దళితులకు అందించే 27 పథకాలను పూర్తిగా రద్దు చేసిన ఘనత జగన్‌రెడ్డికే దక్కిందన్నారు. కరెంటు రేట్లు, ఇసుక రేట్లు పెరిగిపోయాయని, టీడీపీ అధికారంలోకి రాగానే ఇసుక ఉచితంగా అందిస్తారన్నారు. ఎన్నికల్లో కూటమి అధికారంలోకి రాగానే డీఎస్సీపైనే చంద్రబాబు నాయుడు మొదటి సంతకం చేస్తారన్నారు.

నవ్యాంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దగలిగే సత్తా కూటమికే ఉంది


వృద్ధుడిని ఆప్యాయంగా పలకరిస్తున్న విజయ్‌సింహ

ఉరవకొండ: అప్పుల ఆంధ్రప్రదేశ్‌ను నవ్యాంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దాలంటే కూటమితోనే సాధ్యమని యువనాయకులు విక్రమ్ సింహ, విజయ్‌సింహ అన్నారు. వజ్రకరూరు మండలంలోని కొనకొండ్ల గ్రామంలో ఎమ్మెల్యే తనయులు ఎన్నికల ప్రచారాన్ని బుధవారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి సైకిల్ గుర్తుకు ఓటేయాలని ఓటర్లను అభ్యర్థించారు. సూపర్‌సిక్స్ పథకాల వల్ల కలిగే లబ్ధిని ప్రజలకు వివరించారు. రానున్న ఎన్నికల్లో కూటమి విజయం తథ్యమన్నారు. గ్రామాల అభివృద్ధిని వైసీపీ ప్రభుత్వం విస్మరించిందన్నారు. ఎమ్మెల్యే అభ్యర్థి పయ్యావుల కేశవ్‌కు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. మండల కన్వీనర్ నూతేటి వెంకటేశులు, టీడీపీ నాయకులు నారాయణస్వామి, దస్తగిరి పాల్గొన్నారు.

పింఛన్ కోసం వృద్ధుల పడిగాపులు


సచివాలయం ఎదుట వేచివున్న వృద్ధులు

విడపనకల్లు, మే 1: మండలంలోని వివిధ గ్రామాల్లో వృద్ధులు పింఛన్ల కోసం బుధవారం ఉదయం నుంచి సాయంత్రం వరకూ సచివాలయం ముందు పడిగాపులు కాశారు. హావళిగి గ్రామంలో సచివాలయం ముందు వృద్ధులు ఉదయం నుంచే ఎదురు చూస్తూ ఎండలో ఇబ్బంది పడ్డారు. కొంత మందికి బ్యాంక్ ఖాతాలలో డబ్బులను జమా చేశామని అధికారులు తెలిపారు. మరి కొంత మందికి చేతికి అందిస్తామన్న అధికారులు సాయంత్రం అయినా ఇవ్వలేదు. 98 మందికి చేతికి ఇవ్వాల్సి ఉండగా ఉదయం నుంచి సాయంత్రం వరకూ అధికారులు ఇవ్వలేదు. పింఛన్లు ఎప్పుడు ఇస్తారో అని ఎదురు చూశారు. బ్యాంక్‌లో వేసిన డబ్బులను డ్రా చేసుకునేందుకు వృద్ధులు మినీ బ్యాంక్ వద్ద క్యూ కట్టారు నానా అవస్థలు పడి డబ్బును డ్రా చేసుకునే ప్రయత్నం చేశారు. కానీ చాలా మందికి సాయంత్రం అయినా బ్యాంక్ ఖాతాలకు పింఛన్ డబ్బులు జమకాలేదు. దీంతో వృద్ధులు అధికారులను తిట్టుకుంటూ ఉసూరుమని వెళ్లిపోయారు.

టీడీపీ హయాంలోనే ముస్లింలకు పెద్దపీట

గుత్తి,మే1: టీడీపీ ప్రభుత్వ హయాంలో ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబు ముస్లింలకు పెద్దపీట వేశారని ముస్లిం మైనార్టీ రాష్ట్ర అధ్యక్షుడు మౌలానా ముస్తాక్ అహ్మద్ అన్నారు. స్థానిక టీడీపీ కార్యాలయంలో బుధవారం సాయంత్రం ముస్లిం మైనార్టీల సమావేశం నిర్వహించారు. అనంతరం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వైఎస్ జగన్ ఓటమి భయంతోనే టీడీపీపై అసత్య ప్రచారాలు చేస్తున్నాడని ధ్వజమెత్తారు. గత ప్రభుత్వ హయంలో రంజాన్ తోఫా, దుల్హాన్ పథకం అంటూ అనేక పథకాలను ప్రవేశ పెట్టారన్నారు. ఇమామ్‌లు, మౌజన్‌లను గుర్తించి వేతనాలు ఇచ్చారన్నారు. కోట్లాది రూపాయలు వెచ్చించి మసీదుల అభివృద్ధితో పాటు కళాశాలలు నిర్మించారని ఆయన గుర్తు చేశారు. ఆలూరు మార్కెట్ యార్డు చైర్మన్ గుమ్మనూరు నారాయణ, రాష్ట్ర మైనార్టీ నాయకులు, టౌన్‌బ్యాంక్ అధ్యక్షుడు అబ్దుల్‌జిలాన్, సర్పంచు భరత్‌కుమార్, నాయకులు దిల్కాశీనా, నారాయణస్వామి, ఎంకేచౌదరి, కేశవనాయుడు, న్యాయవాది సోమశేఖర్, ఎస్‌ఎంబాష, మహ్మద్‌అలీ పాల్గొన్నారు.

ఓటు అడిగే హక్కు నా ఒక్కడికే...

● కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థి శైలజానాథ్

పుట్లూరు, మే1: నియోజకవర్గంలో నేను చేసిన అభివృద్ధి తప్ప ఏమి కనిపించడం లేదని, ఓటు అడిగే హక్కు నాకే ఉందని కాంగ్రెస్ అభ్యర్థి శైలజానాథ్ అన్నారు. మండలకేంద్రంలో బుధవారం రాత్రి నిర్వహించిన సభలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్‌పార్టీ గెలిస్తే విద్య, వైద్య సదుపాయాలు కల్పించి, రైతుల రుణమాఫీ చేస్తుందన్నారు. గతంలో నిలిచిపోయిన పెండింగ్ పనులను పూర్తి చేస్తామన్నారు. ముందుగా ఇంటింటికి తిరిగి ప్రచారం చేశారు. నాయకులు గూడూరు మోహన్ తదితరులు పాల్గొన్నారు.

కమ్మసంఘం ఆధ్వర్యంలో ప్రచారం


జంబులపాడులో ప్రచారం చేస్తున్న కమ్మసేవా సంఘం సభ్యులు

తాడిపత్రి టౌన్, మే 1: మండలంలోని జంబులపాడు, వంగనూరు, కొండేపల్లి గ్రామాల్లో కమ్మసేవా సంఘం సభ్యులు కూటమి అభ్యర్థి జేసీ అస్మిత్‌రెడ్డి తరఫున బుధవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి మేనిఫెస్టో కరపత్రాలను అందించి పథకాలను వివరించారు. టీడీపీతోనే సంక్షేమం, అభివృద్ధి సాధ్యమని ప్రజలకు వివరించారు. సైకిల్‌కు ఓటు వేసి జేసీ అస్మిత్‌రెడ్డిని గెలిపించాలని ప్రజలను కోరారు. సంఘం సభ్యులు ప్రభాకర్‌నాయుడు, చల్లా సూరి, చింబిలి ప్రసాద్‌నాయుడు, వెంకటనాయుడు, లోకేష్‌నాయుడు, జనార్ధన్‌నాయుడు, కిషోర్ పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ మహిళ మృతి

డీ.హీరేహాళ్, మే 1: మండలంలోని మురడి గ్రామానికి చెందిన కవితమ్మ(35) అనే మహిళ పాము కాటుకు గురై బళ్లారి ఆస్పత్రిలో చికిత్స పొందుతూ బుధవారం మృతిచెందింది. పోలీసులు, గ్రామస్థులు తెలిపిన మేరకు 29న రాత్రి ఇంటి ముందు ఆరుబయట నిద్రిస్తున్న సమయంలో కవితమ్మకు పాము కాటువేసింది. విషయం తెలిసిన వెంటనే కుటుంబసభ్యులు బళ్లారి విమ్స్ ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతూ బుధవారం మరణించినట్లు ఎస్ఐ గురుప్రసాద్‌రెడ్డి తెలిపారు. ఈమెకు ముగ్గురు కొడుకులు సంతానం ఉన్నారన్నారు. భర్త దాసప్ప ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

కర్ణాటక మద్యం స్వాధీనం

డీ.హీరేహాళ్, మే 1: కర్ణాటక ప్రాంతం నుంచి ఆంధ్రాకు తరలిస్తున్న భారీ మొత్తంలో మద్యాన్ని బుధవారం పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఎస్ఐ గురుప్రసాద్‌రెడ్డి తెలిపిన మేరకు కాదలూరు చెక్‌పోస్టు వద్ద సిబ్బందితో వాహనాలు తనిఖీ చేస్తుండగా కర్ణాటక ఉర్తాల్ గ్రామం నుంచి వస్తున్న ద్విచక్ర వాహనాన్ని తనిఖీ చేయగా ఎనిమిది కేసులలో 768 కర్ణాటక టెట్రాప్యాకెట్లు ఉన్నట్లు గుర్తించామనాన్నారు. మద్యం గొడిశలపల్లి గ్రామానికి చెందిన నారాయణరెడ్డి, వీరేష్‌లను అదుపులోకి తీసుకొని వాహనాన్ని స్వాధీనం చేసుకొని పోలీస్‌స్టేషన్‌కు తరలించామన్నారు. నిందితులపై నమోదు చేసినట్లు తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

గుత్తి, మే 1: పట్టణంలోని ఎన్టీఆర్ సర్కిల్‌లో లారీ కింద పడి మతిస్థిమితం లేని కురువ శివన్న (26)అనే వ్యక్తి మృతిచెందినట్లు బుధవారం పోలీసులు తెలిపారు. కర్ణాటక రాష్ట్రం బళ్లారికి చెందిన కురువ శివన్న మతిస్థిమితం లేక రైల్లో దిగి వచ్చి ప్రమాదవశాత్తు లారీ కింద పడి మృతి చెందాడన్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

రాజీనామా చేసిన వలంటీర్‌తో పింఛన్ పంపిణీ


పింఛన్ పంచుతున్న రాజీనామా చేసిన వలంటీర్ షెక్షావలి

పెద్దపప్పూరు, మే 1: మండలంలోని వరదాయపల్లి గ్రామంలో బుధవారం రాజీనామా చేసిన వలంటీర్ షెక్షావలితో సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్ హేమలత పింఛన్ పంపిణీ చేయించారు. పింఛన్ పంపిణీలో హేమలత్ ఫింగర్ ప్రింట్ తీసుకుంటుండగా వెనుక నుంచి షెక్షావలి డబ్బులు ఇస్తుండడం కనిపించింది. పింఛన్ సొమ్ము ఇస్తూ వచ్చే ఎన్నికల్లో వైసీపీకి ఓటువేయాలని లేదంటే మీకు పింఛన్ రాదని లబ్ధిదారులను భయభ్రాంతులకు గురిచేసినట్లు తెలిసింది. పింఛన్ అందజేస్తుండగా స్థానికులు ఫొటోలు, వీడియోలు తీయడంతో షెక్షావలి అక్కడి నుంచి పరారయ్యాడు. ఎంపీడీఓ కవితకు ఫిర్యాదుచేయడంతో ఆమె గ్రామానికి వెళ్లి విచారించారు. పింఛన్ సొమ్మును వెల్ఫేర్ అసిస్టెంట్ పంపిణీ చేయవద్దని ఎంపీడీఓ ఆదేశించింది.

కుర్లపల్లిలో 40 ఇళ్లకు విద్యుత్ షాక్


ఇంట్లో కాలిపోయిన టీవీ, సామగ్రి

కళ్యాణదుర్గం, మే 1: కంబదూరు మండలం కుర్లపల్లిలో 40 ఇళ్లకు ఒకేసారి కరెంట్ షాక్ కొట్టింది. బుధవారం తెల్లవారుజామున సమయంలో ఈ సంఘటన చోటు చేసుకోవడంతో ఆ కాలనీవాసులంతా భయాందోళనకు గురయ్యారు. గ్రామంలో వున్న ట్రాన్స్‌ఫార్మర్‌కు ట్రాన్స్‌కో అధికారులు సరైన మరమ్మతులు చేయకపోవడంతోనే కరెంట్ షాక్‌కు కారణమైనట్లు కాలనీవాసులు వాపోయారు. నాగార్జున అనే వ్యక్తి ఇంట్లో టీవీ ఒక్కసారిగా పేలడంతో ఇల్లంతా దగ్ధమైంది. రూ.3 లక్షలు ఆస్తినష్టం సంభవించింది. పేలుడు ధాటికి ప్రధాన ద్వారం వద్ద వున్న తలుపులు చెల్లాచెదురుగా పడిపోయాయి. గతంలోనూ ఇలాగే ట్రాన్స్‌ఫార్మర్ సమస్యతోనే కరెంట్ షాక్‌కు గురవుతూ వస్తున్నారు.

అష్టావధాని ప్రభావతి మృతి



గుంతకల్లు, మే 1: పట్టణానికి చెందిన అష్టావధాని ఎం.కృష్ణ ప్రభావతి (72) అనారోగ్యంతో మృతిచెందారు. ప్రభావతి స్థానిక రైల్వే ఉన్నత పాఠశాలలో తెలుగు ఉపాధ్యాయురాలిగా, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్‌గా విధులు నిర్వహించి పదవీ విరమణ పొందారు. ఉపాధ్యాయురాలిగా ఉన్న సమయంలో తెలుగులో అష్టావధానాలు చేసేవారు. శ్రీభారతీ సాహితీ సమితికి అధ్యక్షురాలిగా పనిచేసి సాహిత్యసేవ చేశారు. అనారోగ్యంతో బాధపడుతూ విజయవాడ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ బుధవారం మృతిచెందారు. సాయంత్రం ఆమె మృతదేహాన్ని గుంతకల్లులోని విజయనగర్ కాలనీలోని ఆమె స్వగృహానికి తీసుకువచ్చారు.

నేడు కాలవ పర్యటన ఇలా...

రాయదుర్గం, మే 1: కూటమి అభ్యర్థి కాలవ శ్రీనివాసులు గురువారం ఉదయం నుంచి రాత్రి వరకు ప్రచార కార్యక్రమాల్లో పాల్గొననున్నారు. ఉదయం 7 గంటలకు పట్టణంలోని 19, 22 వార్డులలో ప్రచారం చేస్తారు. 10.30 గంటలకు బలిజ కులస్థులతో ఆత్మీయ సమావేశం నిర్వహిస్తారు. సాయంత్రం నాలుగు గంటలకు కణేకల్లు మండలం బ్రహ్మసముద్రంలో రోడ్‌షో నిర్వహిస్తారు. ఐదు గంటలకు కణేకల్లు పట్టణంలోని రైస్‌మిల్‌లో వీరశైవ లింగాయత్ కులస్థులతో ఆత్మీయ సమావేశంలో పాల్గొంటారు.

నేడు కూటమి అభ్యర్థి రోడ్‌షో

యాడికి, మే1: కూటమి అభ్యర్థి జేసీ అస్మిత్‌రెడ్డి గురువారం మండల వ్యాప్తంగా పలు గ్రామాల్లో రోడ్‌షో, పబ్లిక్ మీటింగ్‌లు నిర్వహించనున్నట్లు టీడీపీ మండల కన్వీనర్ రుద్రమనాయుడు తెలిపారు. సాయంత్రం 3:30గంటలకు పుప్పాలతండా, వెంగన్నపల్లి గ్రామాలకు సంబంధించి పుప్పాల గ్రామంలో మీటింగ్ నిర్వహించనున్నట్లు తెలిపారు.

నేడు శ్రావణిశ్రీ ప్రచారం

యల్లనూరు, మే1: మండలంలో గురువారం టీడీపీ శింగనమల అభ్యర్థి బండారు శ్రావణిశ్రీ ప్రచారం నిర్వహిస్తున్నట్లు మండల ఆ పార్టీ రామాంజనేయులు, అనిల్‌కుమార్‌చౌదరి తెలిపారు. ఉదయం వెంకటాద్రిపల్లి నుంచి ప్రారంభమై కృష్ణాపురం, జంగంపల్లి, పాతపల్లి, వెన్నపూసపల్లి, గడ్డంవారిపల్లి, లింగారెడ్డిపల్లి, మల్లాగుండ్ల గ్రామాల్లో ప్రచారం నిర్వహిస్తారని తెలిపారు.

టీడీపీకి మద్దతు తెలిపిన నిరుద్యోగుల ఐక్యవేదిక

కళ్యాణదుర్గంరూరల్, మే 1: టీడీపీకి నిరుద్యోగుల ఐక్యవేదిక వ్యవస్థాపక అధ్యక్షుడు రామన్న మద్దతు తెలిపారు. పట్టణంలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాలులో బుధవారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఆయన మాట్లాడుతూ టీడీపీ, బీజేపీ, జనసేన కూటమి ఉమ్మడి అభ్యర్థి అమిలినేని సురేంద్రబాబుకు సంపూర్ణ మద్దతు ప్రకటించారు. కార్యక్రమంలో నిరుద్యోగ ఐక్య వేదిక నాయకులు పాల్గొన్నారు.

వలంటీర్ల రాజీనామా

పుట్లూరు, మే1: మండలకేంద్రంలోని సచివాలయంలో పని చేసే గ్రామ వలంటీర్లు 15మంది బుధవారం మూకుమ్మడిగా రాజీనామా చేశారు. ఎన్నికలు దగ్గర పడుతున్న నేపథ్యంలో ప్రచారానికి సిద్ధం కావాలంటూ కొందరు వైసీపీ ముఖ్యనేతలు చెబుతుండడంతో రాజీనామా చేసినట్లు తెలుస్తోంది. ఈ రాజీనామాలను బుధవారం ఎంపీడీఓ దస్తగిరి ఆమోదించారు.